జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ ఆదివారం 20 సెప్టెంబర్ 2026 సంపుటి : 01 సంచిక :247 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సొంత నియోజకవర్గంలో
# పవన్ కల్యాణ్ పర్యటన



- పిఠాపురంలో రూ. 1,500 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్
- రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ. 200 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ. 80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్సుకు శ్రీకారం
- మహిళా సంఘాలకు రూ. 120 కోట్ల రుణాలు, మత్స్యకారులకు ఆధునిక పరికరాల పంపిణీ
- తాగునీటి పథకాలు, రోడ్ ఓవర్ బ్రిడ్జి వంటి కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన

**అమరావతి**

ఏపీ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురాన్ని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, సుమారు రూ. 1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటనలో భాగంగా సోమవారం, - మిగతా3లో

## యూపీఐ పేమెంట్లు స్వీకరించబోం.. నగదు మాత్రమే!

- తాము యూపీఐ చెల్లింపులు స్వీకరించబోం
- నగదు మాత్రమే తీసుకుంటాం
- రూ.2000కు మించిన లావాదేవీలపై 0.4 శాతం ఎండీఆర్ విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే






## బ్రిక్స్‌లోనూ యువత భాగస్వామ్యం

- 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు'
- రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోదీ
- 20వ రోజ్‌గార్ మేళాలో 51 వేలకు పైగా నియామక పత్రాల పంపిణీ
- దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ మేళా

## నీటి వనరుల నిర్వహణపై
# ప్రత్యేక దృష్టి

- రాష్ట్రంలోని 513 మండలాల్లో కరవు
- అధికారుల ప్రాథమిక అంచనా
- వర్షాభావ పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు
- సూక్ష్మ సేద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలిచ్చారు.
- పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి



**అమరావతి**

ఏపీలో 513 మండలాల్లో కరవు ఛాయలు అలుముకోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి హై అలర్ట్ ప్రకటించారు. రైతు పంటకు భరోసా, ప్రజలకు నీటి భద్రతే లక్ష్యంగా సీఎం ముందస్తు యాక్షన్ ప్లాన్‌కు దిశానిర్దేశం చేశారు. వర్షాభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి అక్టోబర్ 1న కరవు మండలాలను ప్రకటించాలని ఆదేశించారు. పంట నష్టం రాకుండా ఇప్పటి నుంచే చర్యలు మొదలు పెట్టాలని, సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగును ప్రోత్సహించాలని తాగునీటి ఎద్దడి రాకుండా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ మేరకు అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు రాష్ట్రంలో నెలకొన్న కరవు ముప్పుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ వ్యాప్తంగా కరవు ప్రభావాన్ని ఎప్పటికప్పుడు - మిగతా3లో



## దేశమంతా
## ఓ సిస్టమ్ చేతిలో బందీ

- విద్యార్థులు ప్రశ్నించడం ఆ సిస్టమ్‌కు ఇష్టం లేదు
- ఆ ఆరుగురే వ్యవస్థను నడిపిస్తున్నారు
- ఛాత్రోం కీ గూంజ్ ప్రచారంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశమంతా ఒక వ్యవస్థ చేతిలో బందీగా ఉందని ఆరోపణలు
- విద్యార్థులు ప్రశ్నిస్తున్నందుకు ఆ సిస్టమ్ వారిని భయపెడుతోందన్న కాంగ్రెస్ నేత



## 20ఏళ్లలో భారత జీడీపీ 38 ట్రిలియన్ డాలర్లకు చేరుతుంది

- ఐఐటీ రూర్కీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దోభాల్
- దేశం అద్భుతమైన భవిష్యత్తు వైపు అడుగులేస్తోందని వెల్లడి
- 2047 వరకు ఉన్న సమయం నిజమైన 'అమృత కాలం' అని వ్యాఖ్య



## నైరుతి రుతుపవనాల తిరోగమనం షురూ

- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం!
- దేశాన్ని వీడుతున్న నైరుతి రుతుపవనాలు
- సెప్టెంబర్ 19న పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి తిరోగమనం ప్రారంభం
- ఈసారి దేశవ్యాప్తంగా 15 శాతం లోటు వర్షపాతం నమోదైందని ఐఎండీ ప్రకటన

## త్వరలో విశ్వనగరంగా
# విశాఖ




- 28,445 కుటుంబాలకు యాజమాన్య హక్కులు
- లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్‌లను పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు
- దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందే నగరం విశాఖ

**విశాఖపట్నం**

కూడు, గూడు, గుడ్డ అనే ఎన్టీఆర్ నినాదాన్నే తాము విధానంగా మార్చుకుని పేదలందరికీ నివాస వసతి కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖలో ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న 28 వేలకుపైగా పేదలకు వారి ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలను చంద్రబాబు అందించారు. లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు అందించి సుభాకాంక్షలు తెలియజేశారు. వేల మంది ప్రజలకు ఇంటిపై శాశ్వత హక్కు కల్పిస్తున్న ఈరోజు తన జీవితంలో మర్చిపోనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నా జీవితం ధన్యమైంది, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తున్నా. 11 మండలాలకు చెందిన 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మీరు ఉండే ఇళ్లపై సర్వహక్కులు ఇకనుంచి మీవే. పేదలకు పట్టాభిషేకం - మిగతా3లో



## టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మమత

- బెంగాల్ ఉపఎన్నికల్లో టీఎంసీ పేరు, గుర్తు వాడొద్దన్న ఈసీ
- ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- పార్టీ గుర్తింపు కోల్పోవడం బాధాకరం

## స్థానిక ఎన్నికల్లో
## కూటమిదే విజయం..



- 100 శాతం స్ట్రైక్ రేట్ ఖాయం
- ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నామనేది ముఖ్యం కాదన్న మనోహర్
- కచ్చితంగా విజయం సాధించే స్థానాల్లో పోటీ చేయడమే ముఖ్యమని వ్యాఖ్య
- పవన్ కల్యాణ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్నారని వెల్లడి

# బద్వేల్ చెరువు వద్ద ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛత, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం బద్వేల్ చెరువు వద్ద ఉన్న వినాయక నిమజ్జన ప్రాంతంలో నిర్వహించారు. బద్వేల్ పురపాలక సంఘం కమీషనర్ యం. కృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జన ప్రాంతం పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చే చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రాంతంలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల సరైన నిర్వహణపై సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా కమీషనర్ యం. కృష్ణ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దగలమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యర్థాలను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బి. హరినాథ్, ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. రమణయ్య, బద్వేల్ రూరల్ ఎస్సై చిరంజీవి, స్వర్ణ వార్డు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తో పాటు ఇతర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రూ.2,500 కోట్లు కేటాయించాలి

## అభివృద్ధి దిశగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలి

## సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)**బద్వేల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రూ.2,500 కోట్లు నిధులు కేటాయించాలని, సాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు, పర్యాటకం తదితర రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం భవిష్యత్తులో చేపట్టే పోరాటాలకు ఏడు మండలాల ప్రజలను సమాయత్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం బద్వేల్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన 30 డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్రహ్మసాగర్‌లో 17 టీఎంసీల నీటిని నిల్వ ఉంచి నియోజకవర్గంలోని ప్రతి చెరువును నింపాలని, వెలిగొండ ప్రాజెక్టు నీటిని కలసపాడు మండలంలోని రాచెరువుకు తరలించాలని కోరారు. కుందూ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు సోమశిల ఎత్తిపోతల పథకానికి సంబంధించిన జీఓను అమలు చేసి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, బద్వేల్ పెద్దచెరువును ఒక టీఎంసీ నీటితో నింపాలని డిమాండ్ చేశారు. బద్వేల్ పెద్దచెరువు, కలసపాడు మండలంలోని రాచెరువును మినీ రిజర్వాయర్లుగా ప్రకటించి అభివృద్ధి చేయాలని అన్నారు. లోయర్ సగిలేరు ప్రాజెక్టును ఆధునీకరించి సామర్థ్యాన్ని పెంచాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వమే ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, బంకమట్టి, ఎర్రచందనం, జామాయిల్, వెదురు ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని తెలిపారు. కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల్లో వ్యవసాయ ఆధారిత, లెదర్, డెయిరీ, కోళ్ల పరిశ్రమలను ఏర్పాటు చేసి తగిన రాయితీలు కల్పించాలని కోరారు. అట్లూరు మండలాన్ని ఉద్యాన, పండ్లతోటల ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేసి విత్తన శుద్ధి, నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పాడి పరిశ్రమను ప్రోత్సహించి పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మత్స్యకారులను ఆదుకునేలా చేపలు, రొయ్యల పెంపక చెరువుల్లో వారికి భాగస్వామ్యం కల్పించాలని అన్నారు. బద్వేల్ పట్టణంలో డీఎస్పీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, బద్వేల్, పోరుమామిళ్ల పట్టణాల్లో స్వచ్ఛభారత్ నిధులను పెంచి డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించాలని, పారిశుధ్య చర్యలు చేపట్టి సుందరీకరణతో పాటు పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, కళాక్షేత్రం, క్రీడాకారుల కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. విద్యారంగంలో ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, బద్వేల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పారామెడికల్, నర్సింగ్ కళాశాలలతో పాటు ప్రభుత్వ ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేయాలని అన్నారు. బద్వేల్, పోరుమామిళ్ల పట్టణాల్లో నైపుణ్య శిక్షణా కేంద్రాలు, డ్రైవింగ్ స్కూళ్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పోరుమామిళ్ల పట్టణాన్ని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయాలని, అట్లూరు మండలంలోని అటవీ చెక్‌పోస్టును తొలగించాలని డిమాండ్ చేశారు. బద్వేల్ పట్టణంలోని నాగులచెరువు, భాకరాపేట చెరువులను మినీ ట్యాంక్‌బండ్లుగా అభివృద్ధి చేసి జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు, చరిత్రకారులు, సంగీత, సాహిత్య రంగాల ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. బద్వేల్, పోరుమామిళ్ల పట్టణాల్లోని ఆసుపత్రులను 500 పడకల ఆసుపత్రులుగా అభివృద్ధి చేసి ఆధునిక వైద్య, ల్యాబొరేటరీ పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది వైద్యులు, సిబ్బందిని నియమించి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తేవాలని అన్నారు. ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయాలని, గోపవరం మండలానికి కవయిత్రి మొల్ల పేరును నామకరణం చేయాలని, కాశినాయన క్షేత్రాన్ని పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో సొంత భవనాల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి సాహిత్యం, ప్రజాకళలు, ప్రజాకళాకారులను ప్రోత్సహించాలని, బద్వేల్, పోరుమామిళ్ల గ్రంథాలయాలకు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేసి సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని అన్నారు. ఏడు మండలాల్లోని ప్రభుత్వ బంజరు భూములను గుర్తించి ప్రతి భూమిలేని పేద కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని, నియోజకవర్గంలోని జగనన్న కాలనీల్లో మౌలిక వసతులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలం కేటాయించి, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించాలని కోరారు. బద్వేల్ పట్టణంలో 15 నుంచి 25 సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న కుటుంబాల ఇళ్లను క్రమబద్ధీకరించాలని అన్నారు. బద్వేల్, పోరుమామిళ్ల పట్టణాల్లోని భగత్‌సింగ్ నగర్, మార్తమ నగర్, గౌరీశంకర్ నగర్, ఇన్సాఫ్ నగర్, జంగాల కాలనీ, సుందరయ్య కాలనీ, రిక్షా కాలనీ, ఐలమ్మ కాలనీ, తిరుపతి రెడ్డి కాలనీ, సాయినగర్ తదితర పేదల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆయా కాలనీల్లో వీధి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, కుళాయి పైప్‌లైన్లు ఏర్పాటు చేసి, ఇంటి పన్నులు, ఎన్‌ఓసీ వంటి నిబంధనలతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికీ విద్యుత్ మీటర్ ఇవ్వడంతో పాటు ఇళ్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. భాకరాపేట--గిద్దలూరు, ఎర్రగుంట్ల--నెల్లూరు రైల్వే మార్గాలను ఏర్పాటు చేయడం ద్వారా నియోజకవర్గానికి రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. మొత్తంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి రూ.2,500 కోట్లు నిధులు కేటాయించి అన్ని రంగాల్లో వెనుకబాటుతనాన్ని తొలగించాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో చేపట్టే పోరాటాలకు నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలను సమాయత్తం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు ఎం. విజయరావు, సంజీవరాయుడు, మహబూబ్ బాషా, చంద్రపాల్, జయరామరాజు, నారాయణ, జయపాల్, ఈశ్వర్, గంటా భాష, పోతురాజు ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## గొడవర్తి శ్రీనివాస్ రచించిన కడిమి పూలు కవితాసంపుటి ఆవిష్కరణలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**తెలుగు సాహిత్యంలో ఆలమూరు గ్రామం కీర్తి అజరామరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. శనివారం ఆలమూరు గ్రామ దేవత రావులమ్మ ఆలయం వద్ద గ్రామానికి చెందిన కవి గొడవర్తి శ్రీనివాస్ రచించిన కడిమిపూలు కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొని కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదుల లక్ష్మణ శర్మ ఎమ్మెల్యే బండారు సత్యానందరావును వేదాశీర్వచనం చేసి శేష వస్త్రంతో సత్కరించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కడిమి పూలు కవితా సంపుటి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రానికి పూర్వం నుంచి ఆలమూరు గ్రామం ఎందరో కవులకు,మహా మహా రచయితలకు పేరు పొందిందని, ఆ సాహిత్య వాతావరణాన్ని నేటి కవులు సైతం కొనసాగిస్తూ ఉండడం గర్వకారణమన్నారు. కడిమి పూలు అంటే కదంబ పుష్పాలని దేవతలు కదంబ వనాల్లో నడయాడుతారని మన పురాణాలు తెలియజేస్తున్నాయని, ఆ పేరుతో కవితా సంపుటి తీసుకురావడం హర్షణీయమన్నారు. కడిమి పూలు కవితా సంపుటి లోని ప్రజా రాజధాని అమరావతి, కాటన్ దొర, మా తల్లి గోదావరి మొదలైన కవితలను ఉటంకిస్తూ గొడవర్తి శ్రీనివాస్ మంచి కవిత్వం అందించారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సాహితీ కార్యక్రమాలు ఆలమూరులో నిర్వహించాలని శ్రీనివాస్ మరిన్ని మంచి రచనలు చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం శ్రీనివాస్ కు ఎమ్మెల్యే సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, రచయితలు కృష్ణ శ్రీ , డా. ర్యాలి శ్రీనివాస్, డా. చల్లా రవికుమార్, గౌరీ మల్లిక్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గోతిలో దిగబడ్డ లారీ,తప్పిన పెనుప్రమాదం.



**ఆలమూరు సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు మండలం కొత్తూరు నుంచి వెదురుమూడి వెళ్ళే రోడ్డులో స్థానిక పశువుల ఆస్పత్రి నుంచి మురుగు కాలువ వరకూ సుమారు మూడు కిలోమీటర్ల దూరం ఉంది. ఈమధ్యలో ఓఎన్జీసీ రిగ్, పేపర్ మిల్లు, రైస్ మిల్లుల తో పాటు పలు ఇటుక బట్టీలు ఉన్నాయి. అయితే ఇన్ని పరిశ్రమలు ఉన్న ఈ రోడ్డు అభివృద్ధికి ఆమడ దూరం లో ఉండిపోయింది. స్థానిక ఎస్సీ పేట వద్ద గ్రామంలో నున్న రైస్ మిల్లు కు వెళుతున్న నూకల లారీ పచ్చని పంట పొలాల పక్కన ఉన్న గోతిలో వరిగిపోయి పక్కనే ఉన్న హై ఓల్టేజ్ విద్యుత్ స్థంభం సమీపంలోకి వచ్చి ఆగింది. ఆ లారీ ఏమాత్రం విద్యుత్ స్థంభం మీద పడినా పెను ప్రమాదం సంభవించి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఈ రోడ్డు లో ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుందని ఆరోపిస్తున్నారు. ఈరోడ్డు దుస్థితి ఎప్పటికీ మారునోనని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, ఓఎన్జీసీ అధికారులు సత్వరమే స్పందించి రోడ్డు అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## కుష్టువ్యాధి ఇంటింటి సర్వేపై సమీక్ష నిర్ణీత గడువులో సర్వే పూర్తి చేయాలి: జిల్లా అదనపు వైద్యాధికారి

**:డాక్టర్ జయలక్ష్మి**



**గుంతకల్లు, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** కుష్టువ్యాధి గుర్తింపు కోసం నిర్వహిస్తు న్న ఎల్‌సీడీసీ ఇంటింటి సర్వేను ప్రభుత్వం నిర్దేశిం చిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ జయలక్ష్మి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రి లోని సమావేశ భవనంలో కుష్టువ్యాధి ఇంటింటి సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాల ను పరిశీలించిన డాక్టర్ జయలక్ష్మి, సర్వే సమయం లో ఎదురవుతున్న ఇబ్బం దులు, సర్వే నిర్వహించే విధానం తదితర అంశాలపై ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్త లకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి అనుమానిత కుష్టు కేసులను గుర్తించి, తదుపరి వైద్య పరీక్షలకు పంపించాల ని సూచించారు. సర్వే ప్రక్రియను నిర్లక్ష్యం చేయ కుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గంగాధర్, హరిత, సంజీదా, రాఘవేంద్ర, పీఎంఓ నాగన్న, రామదాస్ డీపీఎంఓ, జిల్లా సమన్వయ కర్త జి.వి. రమణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని సంవత్సరాలుగా చొప్పెల్ల గ్రామ దేవాలయాల్లో హరే శ్రీనివాస మహిళ భజన మండలి సేవలు.



**ఆలమూరు సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**కొన్ని సంవత్సరాలుగా చొప్పెల్ల గ్రామంలో ఉన్న ప్రతి దేవాలయంలో ఒక్కొక్క రోజు కేటాయించుకొని క్రమం తప్పకుండా ఒక దీక్షలా హరే శ్రీనివాస మహిళ భజన మండలి వారు కార్యక్రమాలు చేస్తున్నారు. ఏమి ఆశించని వాళ్ల మంచి మనసులకి చొప్పెల్ల గ్రామ దేవతామూర్తులు ఎంతో ఋణపడిపోయి ఉన్నారు.గ్రామ క్షేమం కోరి నిద్రలు మానుకొని, తమ పనులు మానుకొని ప్రతి దేవాలయానికి వెళ్లి అక్కడ వారి స్వరంతో వినిపించే ప్రతి పాట మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి.హరే శ్రీనివాస మహిళ భజన మండలి వారు భగవంతుని నామస్మరణ, భజనలు, కీర్తనలు,భక్తి గీతాలు భజనలు పాడటం.హరినామ స్మరణ వల్ల భక్తి భావన పెరగడం, మనశ్శాంతి పొందడం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందడం, అలాగే సమాజంలో ఐక్యత మరియు పరస్పర సహకారం పెరగడం.చొప్పెల్ల గ్రామ క్షేమం కోసం దేవాలయాల్లో భజనలు చేస్తున్న హరే శ్రీనివాస మహిళ భజన మండలి వారికి చొప్పెల్ల గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## చట్టానికి సహకరించండి!..

**వాహన రిజిస్ట్రేషన్ తప్పనిసరి!..**

**ఎన్.ఓ.సి,సర్టిఫికెట్ కచ్చితంగాఉండాలి!..**

**ఎస్సైఎస్.కె,సాధిక్!..**



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** చట్టానికి సహకరించాలని,ఎస్సై ఎస్.కె సాధిక్,మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శనివారం మండల ప్రజలకు,పోలీస్ శాఖ ప్రెస్ నోట్, విడుదల చేశారు. ద్విచక్ర వాహనాలు కలిగిన ప్రతిఒక్కరూ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు ,వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, అదేవిధంగా మీరు వాహనాన్ని కొనుగోలు చేసేసమయంలో కచ్చితంగా, ఎన్.ఓ.సి, సర్టిఫికెట్ను మీరు ఫైనాన్స్ నందు వాహనమును కొనుగోలుచేసే సమయంలో కచ్చితంగా తీసుకొని మీవద్ద భద్రంగా ఉంచుకోవాలని, సూచించారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఎన్.ఓ.సి సర్టిఫికెట్లు కచ్చితంగా మీ వాహనంలో భద్ర పర్చుకోవాలని, వివరించారు. లేనిపక్షంలో మీవాహనాన్ని పోలీసుశాఖ, అదుపులో తీసుకొనిఅది ఎక్కడన్నా దొంగలించడం జరిగిందా? దాని యొక్క వివరాలు తీసుకొని దొంగతనం చేసిన వాహనం అయినట్లయితే కేసునమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# పెన్షన్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

**: సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము**

**వేలేరుపాడు : 19 సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుఎడులోని స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పిట్టా ప్రసాద్ అధ్యక్షతన జరిగినది,ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము మాట్లాడుతూ వేలేరుపాడు మండల పరిధిలో అర్హత కలిగిన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని కోరారు. వివిధ కారణాల వల్ల పలువురు ఇప్పటివరకు దరఖాస్తులు సమర్పించుకోలేకపోయారని చాలామంది వృద్ధులకి వయసు ఎక్కువగా ఉన్నప్పటికీ అవగాహన లోపం వలన ఆధార్లో వయసు తక్కువగా ఉండటం వల్ల అలాగే వారు వయస్సు నిర్ధారణ చేసుకోవడానికి అప్పట్లో చదువుకోక పోవటం డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు లేకపోవడం వలన చాలామంది వృద్ధులు పెన్షన్ కి దూరం అవుతున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఎవరైతే వృద్ధులు ఉన్నారో వారిని స్థానిక ఎమ్మార్వో,వీఆర్వోల చేత సర్టిఫికెట్ ఇప్పించి వృద్ధులకి పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే భర్త వదిలేసినటువంటి ఒంటరి మహిళలు ఏ గిరిజన ప్రాంతాల్లో పెద్దమనుషుల పంచాయతీ ద్వారా గా చాలామంది విడిపోయినటువంటి పరిస్థితి అయితే వారు పెన్షన్ కి దరఖాస్తు చేసుకోవాలంటే తప్పనిసరిగా కోర్టుల ద్వారా పొందినటువంటి విడాకులు అడుగుతా ఉన్నారు కాబట్టి వారికి కూడా ప్రభుత్వం ఎమ్మార్వో,వీఆర్వో ద్వారా గ్రామంలో ఉన్నటువంటి పెద్దమనుషుల సాక్ష్యాలతో సర్టిఫికెట్ ఇచ్చి వారికి కూడా పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు అలాగే . ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్, బ్యాంకు వివరాలు, ఇతర ధృవపత్రాలు సమకూర్చుకోవడానికి సమయం పడుతోంది . గడువు తక్కువగా ఉండటంతో అర్హులైన వారు పెన్షన్ ప్రయోజనాన్ని కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించేలా దరఖాస్తుల స్వీకరణ గడువును మరికొద్ది రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య నాయకులు కరటం వెంకటేశ్వరావు సోడే ప్రసాద్ కురిమెళ్ళ వెంకటేశ్వరరావు బంధం అర్జున్ తెల్ల మహేష్ పండ హుస్సేన్ తోడం మారయ్య తోడం జోగారావు సీతయ్య సరియం నాగులు తదితరులు పాల్గొన్నారు




# పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**ఆలమూరు సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**మన ఇల్లు, కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకున్నట్లే మన గ్రామం, పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజలకు పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రోడ్లపై చెత్త పేరుకుపోయే వరకు వేచి చూడకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**డ్రైనేజీల్లో చెత్త వేయొద్దు**

డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోవడం వల్ల మురుగు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతాయని, తద్వారా అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత అధిక మొత్తంలో ఖర్చు చేయడం కంటే ముందుగానే పరిశుభ్రతపై దృష్టి పెట్టడం ఎంతో ముఖ్యమన్నారు.

**గ్రామాలు, పట్టణాల పరిశుభ్రతకు ప్రాధాన్యం**

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండటంతో పాటు గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పశువుల వ్యర్థాలు, మానవ వ్యర్థాలు, ప్లాస్టిక్‌ను ఇష్టానుసారంగా పడేయకుండా తగిన విధంగా నిర్వహించాలన్నారు.

**ప్లాస్టిక్ నియంత్రణతో పర్యావరణ పరిరక్షణ**

ప్లాస్టిక్ భూమిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరారు. ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన వాతావరణం అందేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**చెత్త నుంచి సంపద సృష్టి**

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా చెత్తను ఎప్పటికప్పుడు సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేయాలని సూచించారు. ప్లాస్టిక్, గాజు, కాగితం తదితర వ్యర్థాలను విడివిడిగా సేకరించి రీసైక్లింగ్ చేయడం ద్వారా చెత్తను సంపదగా మార్చవచ్చన్నారు. చెత్త నుంచి విద్యుత్, గ్యాస్‌తో పాటు సేంద్రియ ఎరువుల తయారీని ప్రోత్సహించాలని తెలిపారు.స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాలకు అవసరమైన పరికరాలు, వనరులు అందిస్తూ పరిశుభ్రతను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. చెత్తను కిలోల వారీగా సేకరించి, వేరు చేసి, పునర్వినియోగం చేసే విధానాన్ని ప్రజలు అలవాటు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన ఇల్లు మాత్రమే కాదు.. పరిశుభ్రమైన ఊరు కూడా మన బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తించి స్వచ్ఛాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఏకపక్షనిర్ణయాలు గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలు దెబ్బతీసేలా ఉన్నాయి!

## పోలవరంగిరిజన నిర్వాసితులకు ఓ.టి.ఎస్, పేరిట రాష్ట్రప్రభుత్వంతీవ్ర ద్రోహం!..

## రాజ్యాంగ హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు!.. సీ.పీ.ఎం,పార్టీ!..

**వి.ఆర్.పురం,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టు కోసం రాష్ట్రప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను దెబ్బతీసేలాఉన్నాయని, నిర్వాసితులైన,ఆదివాసీగిరిజనులను పునరావాస ప్రక్రియనుండి తప్పించేందుకు రాష్ట్రప్రభుత్వం పన్నినకుట్రను,సీ.పీ.ఎం,పార్టీ పోలవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పున్నం రాజులు,తీవ్రంగా ఖండించారు. గిరిజనేతరులకు అమలు చేస్తున్న "వన్ టైమ్ సెటిల్మెంట్" ఓ.టి.ఎస్,విధానాన్ని ఏజెన్సీప్రాంతగిరిజన కుటుంబాలకు వర్తింపజేయాలని ప్రభుత్వంసూత్రప్రాయంగా అంగీకరించడం రాజ్యాంగ ఉల్లంఘన,గిరిజనతెగల ఉనికికే ప్రమాదకరంగా మారుతుందని ఆయన ఆరోపణలు చేశారు. గిరిజనుల జీవితం అడవి,భూమి,కమ్యూనిటీ వ్యవస్థతో ముడిపడి ఉందని, ఓ.టి.ఎస్,పేరిట కొంత నగదుచేతిలో పెట్టి తరిమేస్తే, గిరిజనులు తమసంస్కృతిని, కమ్యూనిటీ మూలాలను కోల్పోయి అనాథలవుతారని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత ధరలప్రకారం ప్రభుత్వం ఇచ్చే అరకొరనగదుతో బయట సెంటు భూమిగానీ,ఇల్లుగానీ,కొనుగోలు చేయలేరని,ఆర్థిక అవగాహన లేనిగిరిజనులు దళారులచేతిలో మోసపోయి ఉన్న డబ్బును కోల్పోయి శాశ్వత దారిద్ర్యంలోకి నెట్టబడతారని ఇది ప్రభుత్వానికి తగునాని ఆయన ప్రశ్నించారు.పునరావాస ఆర్"అండ్"ఆర్, కాలనీలలో లభించే బడులు,ఆసుపత్రులు, నీటిసదుపాయాలు,రోడ్లుమరియు ప్రభుత్వం ల్పించాల్సిన ప్రత్యామ్నాయ జీవనోపాధి హక్కులను గిరిజనులు శాశ్వతంగా కోల్పోతారని ఆయన తెలిపారు. ల్యాండ్ అక్విజిషన్ అండ్ ఆర్" అండ్"ఆర్ చట్టం - 2013 (ఎల్.ఏ.ఆర్.ఆర్ యాక్ట్ 2013) ఉల్లంఘన,? ఈ చట్టంలోని సెక్షన్ 41, 42 ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనులను సాధ్యమైనంత వరకు నివాసాల నుండి ఖాళీ చేయించకూడదని, ఒకవేళ చేయాల్సి వస్తే వారికి "భూమికి భూమి" పక్కా ఇల్లు మరియు ఆర్"అండ్"ఆర్, కాలనీలలో 28 రకాల మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వం యొక్క చట్టబద్ధమైన బాధ్యతని ఆయన చెప్పారు. నగదుఇచ్చి చేతులుదులుపుకోవడం చట్ట విరుద్ధం అవుతుందని ఆయన దుయ్యబట్టారు.?ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల స్వయంప్రతిపత్తి,ప్రత్యేక రక్షణలను ఐదో షెడ్యూల్ హామీ ఇస్తుందని,ఓ.టి.ఎస్, ద్వారా గిరిజనులు మైదాన ప్రాంతాలకు చెల్లాచెదురు చేయడంవల్ల వారి రాజ్యాంగ రక్షణలు,షెడ్యూల్డ్ తెగ, హోదా దెబ్బతింటాయని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన విరమించుకోవాలని సలహా ఇచ్చారు.?? షెడ్యూల్ ప్రాంతాలలో నిర్వాసితుల పునరావాస విధానంలో ఎలాంటి మార్పులు చేయాలన్నాసంబంధిత గ్రామసభల ముందస్తుఆమోదం తప్పనిసరి.ప్రభుత్వంగ్రామసభలను కాలరాసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని, ఆరోపించారు. గిరిజనేతరులకు భూముల బదిలీనినిరోధించే 1/70 చట్టం స్ఫూర్తిని దెబ్బతీస్తూ,గిరిజనులను ఖాళీ చేయించి ఆభూములను కార్పొరేట్ సంస్థలకు,ప్రాజెక్టులకు అప్పగించే పరోక్షకుట్ర ఇందులో దాగి ఉందనిఅన్నారు.?జీ.వో ఎం.ఎస్,నెంబర్ 68 లోపాల అమలు,?రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానప్రకారం నిర్వాసిత కుటుంబానికి నిర్దేశిత ప్రమాణాలప్రకారం ఇల్లు,పరిహారం అందించాలని సూచించారు. ఓ.టి.ఎస్,ద్వారా ఈ జీ.వో అమలు నుండి ప్రభుత్వం తప్పుకుంటోందని ఆయన అన్నారు.




## 40 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** పట్టణంలో 15 ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న 40 లక్షల విలువైన అభివృద్ధి పనులకు గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పూజ చేసి పనులు ప్రారంభించారు. పట్టణంలో ని భీమలింగేశ్వర స్వామి కాలనీలో 10 లక్షల సిసి రోడ్ నిర్మాణానికి, అలాగే 22 లక్షల తాగునీటి పైప్ లైన్ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఆలూరు రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర సీసీ రోడ్డు నిర్మాణానికి 10 లక్షలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం మన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల ను గుర్తించి వాటి పరిష్కారా నికి ప్రాధాన్యత ఇస్తున్నా మని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మరియు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బివిఎస్ కృష్ణారెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ అష్మెట్ మస్తాన్ యాదవ్, అంజి, శివన్న మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు రంగన్న, మహేష్, విద్యా రాణి, సింగల్ విండో చైర్మన్ తలారి మస్తానప్ప, వాల్మీకి రాము, మున్సిపల్ అధికారులు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోగనిర్ధారణలో రేడియాలజీ పాత్ర పై విద్యార్థులకు అవగాహన



**గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్యరంగంలో నిర్వహించు అత్యాధునిక వైద్య పరీక్షల లో రేడియాలజీ యొక్క పాత్రను ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ హర్షద్ విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎక్స్ రే,సిటీ స్కానింగ్ ఎమ్మారై వంటి పరీక్షలను ఏ పద్ధతిలో నిర్వహిస్తారు, రోగ నిర్ధారణ ఎలా నిర్వహిస్తారు అన్న అంశాలను వివరిస్తూ రోగ నివారణకు ఎటువంటి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, కాలుష్యానికి దూరంగా ఉండి మంచి ఆరోగ్యాన్ని పొందాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం ఎస్ కె పీ కళాశాల పరిశోధన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి లక్ష్మయ్య, పరిశోధన విభాగం అధిపతి డాక్టర్ సి మాధవి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె హనుమంత్ రెడ్డి, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ ఇతర అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సిపూడి గ్రామంలో ఘనంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించిన కూటమి నాయకులు.





**ఆలమూరు సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.స్వచ్ఛ ఆంధ్ర ఉ స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ భారత్,ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్‌ను నివారిద్దాం–పర్యావరణాన్ని కాపాడుదాం, "స్వచ్ఛ భారత్ మన లక్ష్యం" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్లాస్టిక్ మన జీవన విధానంలో నిత్యావసర వస్తువుగా మారిపోయిందని అయితే ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వీలైనంత వరకు పూర్తిగా నివారించాలని కోరారు.అలాగే పరిశుభ్రమైన గ్రామాలు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వడ్డీ నాగ దొరయ్య,ఆలమూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దునే స్వామి నాయుడు,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సుంకర శ్రీరాములు,చొప్పెల్ల పిఏసిఎస్ డైరెక్టర్, బీజేపీ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగిరెడ్డి స్వామి,కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధ ఉద్యమానికి కదలిరండి

**అక్టోబర్ 2, 6, 7 తేదీల్లో జరిగే సమావేశాలను విజయవంతం చేయాలి**

**ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నేతలు**

**హోళగుందలో ఎం ఆర్ పి ఎస్, ఎం పి ఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం**

**హోళగుంద, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి న్యూస్ –** మద్యపాన నిషేధం కోసం జరిగే ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు, అక్టోబర్ 2, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న వివిధ సమావేశాలను విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్, ఎం పి ఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్, మండల అధ్యక్షుడు ఎస్. కంచప్ప మాదిగ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం ఆర్ పి ఎస్, ఎం పి ఎస్ అనుబంధ సంఘాల ఇన్‌చార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు చిన్న మాదిగ మాట్లాడుతూ.. పేద, బడుగు వర్గాల ప్రజల జీవితాలను మద్యపానం తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, మద్యపాన నిషేధం కోసం చేపడుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన పలు సామాజిక ఉద్యమాలు, సాధించిన ఫలితాలను వివరించారు. అక్టోబర్ 2న మద్యపాన నిషేధం కోసం నిర్వహించే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6న హైదరాబాద్ కేంద్రంగా విద్యార్థులతో నిర్వహించే జాతీయ సమావేశానికి, అక్టోబర్ 7న అమరావతి కేంద్రంగా జరిగే నూతన ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి మండల కమిటీల జాతీయ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సీనియర్ నాయకులు మల్లికార్జున, పకీరప్ప, నాగరకనిమి వెంకటేష్, పల్లి ఈరన్న, వెంకటేష్, శేషగిరి, గోవర్ధన్, కంచప్ప, మంగన్న, కలప్ప, ఎంకప్పతో పాటు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు తప్పేట మల్లికార్జున, పంచగుండిగ వెంకటేష్, నారాయణ, నాగేంద్ర, మల్లయ్య, మృత్యుంజయ రాజు, భీమా, పరశురాం, హనుమంతు, ఎం ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రంగప్ప, బసవ తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి కార్యకర్తలకు నేనున్నానంటూ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



**ప్రజాజ్యోతి న్యూస్: ప్యాపిలి సెప్టెంబర్ 19** ప్యాపిలి మండలంలో శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ నందు శనివారం రోజు వైఎస్ఆర్సిపి విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేందర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ నలభై ఐదు లక్షల మంది తల్లులకు అమ్మఒడి అందించాం. అదే విధంగా రైతు భరోసా కింద దాదాపు 54 లక్షల మంది రైతులకు ఆర్థిక సహాయం అందించాం. పంటల బీమా ద్వారా కూడా దాదాపు 54 లక్షల మంది రైతులకు రక్షణ కల్పించాం.అదే విధంగా వైఎస్సార్ ఆసరా ద్వారా అక్కాచెల్లెమ్మలకు దాదాపు 79 లక్షల మందికి ప్రయోజనం అందించాం. ఆసరా అంటే ఏమిటి? ఒక్కొక్కరికి ఐదు సంవత్సరాల కాలంలో దాదాపు లక్ష రూపాయల వరకు ఆర్థిక ప్రయోజనం అందించే కార్యక్రమం. అదే విధంగా వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 30 లక్షల మంది మహిళలకు సహాయం అందించాం.ఇవన్నీ చేసిన తర్వాత వారు సులభంగా ఒక విషయం కనుక్కున్నారు. ఏమిటది? ఈ పథకాలు ఉన్నాయి కదా... వీటికి మరింత ఎక్కువ ఇస్తామని ఎన్నికల సమయంలో చెబుదాం. ఎన్నికల తర్వాత వాటిని అమలు చేస్తామని చెబుదాం. ఇదే వాళ్లు చేసిన పథకం అని మేము ప్రశ్నిస్తున్నాం.ఈరోజు రెండు సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ రెండు సంవత్సరాల్లో పెన్షన్ల విషయంలోనూ, అమ్మఒడి విషయంలోనూ అనేక మందిని పక్కన పెట్టారని మేము ఆరోపిస్తున్నాం.ఈరోజు వ్యవసాయ పరిస్థితిని చూస్తే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా వ్యవసాయంపై ఆధారపడినవారే. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం దరికీ తెలుసు.నేను ఒక విషయం స్పష్టంగా చెబుతున్నాను. చంద్రబాబు గారి ప్రభుత్వం ఉన్న సమయంలో వర్షాలు సమృద్ధిగా పడితే ఆశ్చర్యపడాల్సిన పరిస్థితి వస్తుందని నేను విమర్శిస్తున్నాను. మన పురాణాల్లో కూడా రాజు పాలన, ప్రకృతి పరిస్థితుల గురించి అనేక విషయాలు చెప్పబడ్డాయి. ప్రజల కష్టాలు, రైతుల బాధలు పాలకులు పట్టించుకోవాలని మన సంప్రదాయం చెబుతుంది.కానీ ఈరోజు పరిస్థితిని చూస్తే, అతివృష్టి వచ్చినా పంటలకు నష్టం, వర్షాలు లేకపోయినా పంటలకు నష్టం. రైతుకు అనుకూలంగా ఉండే వర్షాలు మాత్రం సకాలంలో పడటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంత దుర్భరమైన పరిస్థితి ఉన్నప్పుడు ప్రభుత్వానికి రైతులతో ఎంతవరకు సంబంధం ఉందో ప్రజలు ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మనలో ఎంతమందికి తెలుసు మన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఎవరో తెలుస? రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో వ్యవసాయశాఖ మంత్రి మన ప్రాంతంలో ఎక్కడైనా కనిపించారా? రైతుల సమస్యలను తెలుసుకోవడానికి ప్రత్యక్షంగా వచ్చారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రైతుల పట్ల, వ్యవసాయం పట్ల, సామాన్య ప్రజల పట్ల ప్రభుత్వానికి తగిన శ్రద్ధ లేదని మేము భావిస్తున్నాం.కరువు పరిస్థితులు వచ్చినప్పుడు ప్రభుత్వం రైతులకు అండగా నిలబడాలి. రైతులకు భరోసా కల్పించాలి. కానీ కరువు వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం నుంచి రైతులకు తగిన భరోసా కనిపించడం లేదని మేము విమర్శిస్తున్నాం. చివరకు రైతుల పంటల బీమా విషయంలో కూడా ప్రీమియం చెల్లింపు గురించి రైతులపై భారం పడుతోందని రైతులు చెబుతున్నారు. ఇదేనా వీరి పరిపాలన?ఈ పరిపాలనలో తెల్లవారుజామున లేచినప్పటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గొంతు ఎలా నొక్కాలి? వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎలా ఇబ్బంది పెట్టాలి? కార్యకర్తలను ఎలా ఇబ్బంది పెట్టాలి? అనే విధంగానే ప్రభుత్వం వ్యవహరిస్తోందని మేము ఆరోపిస్తున్నాం.నిజం చెప్పాలంటే, ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా తమ గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలి.'అమ్మఒడి వద్దు' అని చెప్పే ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉన్నాడా?'రైతు భరోసా వద్దు' అని చెప్పే ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉన్నాడా? 'ఆసరా వద్దు' అని చెప్పే ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉన్నాడా?'చేయూత వద్దు' అని చెప్పే ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఉన్నాడా? ఎవరైనా ఈ పథకాలు వద్దని చెబుతారా? ఎందుకంటే ఆ పథకాల ప్రయోజనం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే కాదు, సాధారణ ప్రజలకు కూడా అందింది. తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజలకు కూడా ఆ ప్రయోజనాలు అందాయి. ఎందు కంటే జగన్మోహన్ రెడ్డి ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పారు---ప్రభుత్వం ఎప్పుడూ పార్టీ, కులం, మతం ఆధారంగా వివక్ష చూపకూడదని. ఆ ఆలోచనతోనే పరిపాలన సాగించామని మేము చెబుతున్నాం. అందుకే ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే కాకుండా, సామాన్య ప్రజలకు కూడా గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాయి. ఇది మనం ప్రజల మధ్యకు వెళ్లి చెప్పాల్సిన విషయం. మీరు ఇచ్చినది రాజకీయ సభలో చేసిన సుదీర్ఘ ప్రసంగం. ఇందులో రోడ్లు, చెరువులు, గోరకల్ నీటి పథకం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఆసుపత్రి, పాఠశాలలు, రైతులకు ఆర్థిక సహాయం వంటి అనేక అంశాలు ఉన్నాయి. దీనిని ప్రచారాత్మకంగా మరింత ప్రభావవంతంగా మార్చడం కాకుండా, వాస్తవాలు--ప్రశ్నలు స్పష్టంగా కనిపించే తటస్థ రూపంలో ఇలా క్రమబద్ధీకరించవచ్చు:పెండింగ్‌లో ఉన్న చెరువుల పనులు ఎన్ని? అవి ఎందుకు పూర్తికాలేదు? గోరకల్ రిజర్వాయర్ నుంచి నియోజకవర్గానికి తాగునీరు అందించే పనులు ఏ దశలో ఉన్నాయి? ఏ పనులు పూర్తయ్యాయి, ఏవి పెండింగ్‌లో ఉన్నాయి?ప్యాపిలిలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్‌కు మంజూరైన నిధులు, టెండర్ పరిస్థితి ఏమిటి? వందపడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ వంటి వైద్య సౌకర్యాల పరిస్థితి ఏమిటి? ఆసుపత్రి భవనం, బెడ్లు, బెంచీలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎంత నిధులు కేటాయించారు? అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాం వీటిపైన సమాధానం చెప్పే దమ్ముందా అని ప్రశ్నిస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలోప్యాపిలి మాజీ సర్పంచు లక్ష్మీదేవి , సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి,రాజా మురళి భువనేశ్వర్ రెడ్డి, బోరెడ్డి రాము,రజనీకాంత్ రెడ్డి పుల్లారెడ్డి రాంచంద్ర రెడ్డి పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,మెట్టు వెంకటేశ్వరరెడ్డి బాలయ్య జక్కులచెరువు కొండయ్య,బోరా మల్లికార్జున రెడ్డి, రామసుబ్బయ్య రామమూర్తి, బండి ఎర్రిస్వామి, అగ్గి మద్దిలేటి అగ్గి విజయ్, కర్రే ఓబ్లేస్, బండి పెద్దయ్య, యమ్మ వెంకటరంగయ్య వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

# ఆకాశం వైపు అన్నదాత చూపు

**బాపట్లలో వర్షాభావం సాగు పెట్టుబడులపై రైతుల్లో ఆందోళన**

**బాపట్ల సెప్టెంబరు 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షం కోసం ఎదురుచూపులు.ఇప్పటికే చేసిన సాగు ఖర్చులపై ఆందోళన.ముందుకు సాగాలంటే నీరు, ఆగిపోతే పెట్టుబడుల నష్టం. బాపట్ల నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ప్రస్తుతం వ్యవసాయ పరిస్థితి రైతులను అయోమయంలోకి నెడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఉపసభాపతి కోన రఘుపతి పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు కీలక దశలో వర్షాల కొరత కొనసాగడం ఆందోళనకర పరిణామమని అన్నారు.గ్రామాల్లో పర్యటిస్తూ రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీల నుంచి సమస్యలను తెలుసుకున్నామని రఘుపతి తెలిపారు. సాగు కోసం రైతులు ఇప్పటికే భూముల తయారీ, నారుమడులు, విత్తనాలు, ఎరువులు, కూలీలకు ఖర్చు చేశారని చెప్పారు. ప్రస్తుతం నీటి వనరులపై స్పష్టత లేకపోవడంతో తదుపరి సాగు పనులు ఎలా కొనసాగించాలన్న సందిగ్ధత రైతుల్లో నెలకొందన్నారు.వర్షం ఆలస్యమైతే ప్రభావం పొలానికే పరిమితం కాదని, వ్యవసాయ పనులపై ఆధారపడే కూలీల ఆదాయంపైనా దాని ప్రభావం పడుతుందని రఘుపతి తెలిపారు. సాగు విస్తీర్ణం తగ్గినా, పంటలు దెబ్బతిన్నా గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే పరిస్థితి ఉంటుందని అన్నారు. ఇప్పటికే సాగు కోసం పెట్టిన డబ్బు తిరిగి రాకపోతే రైతుల ఆర్థిక పరిస్థితి మరింత భారమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ పరిస్థితిని సాధారణ వ్యవసాయ సమస్యగా కాకుండా తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమైన అంశంగా చూడాలని రఘుపతి కోరారు. మూడు మండలాల్లో క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని అధికారులు పరిశీలించి, సాగు విస్తీర్ణం, నారుమడులు, నీటి లభ్యత, పంటల పరిస్థితిపై వాస్తవ సమాచారాన్ని సేకరించాలని డిమాండ్ చేశారు.రైతులకు ఎదురయ్యే ఆర్థిక నష్టాన్ని తగ్గించేందుకు పంట రుణాలపై వడ్డీ భారం, పంట బీమా, నష్టపరిహారం వంటి అంశాల్లో ప్రభుత్వం తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సమస్య తలెత్తకుండా కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు జరిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే చర్యలను కూడా ప్రభుత్వం చేపట్టాలని రఘుపతి కోరారు. రైతు ఆదాయం దెబ్బతింటే దాని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద పడుతుందని, అందువల్ల వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకి రాఘవరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, కాగిత సుధీర్‌బాబు, ఇనగలూరి మాల్యాద్రి, మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, పిన్నిబోయిన ప్రసాద్, నక్కా వీరారెడ్డి, చెరుకూరి కిరణ్, జోగి రాజా, ఆట్ల ప్రసాద్‌రెడ్డి, వడ్డిముక్కల రవితేజ, చల్లా రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతోనే పసిపిల్లల బంగారు భవిష్యత్తు

**నెల్లిపాక సెక్టార్‌లో పోషణ మహా కార్యక్రమం**

**గర్భిణీలు, బాలింతలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన**

**ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధమ్మ**



**ఎటపాక, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఎటపాక ప్రాజెక్ట్ సీడీపీవో పి. అరుణ ఆధ్వర్యంలో నెల్లిపాక సెక్టార్ స్థాయి పోషణ మహా కార్యక్రమాన్ని శనివారం పాండురంగాపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో పాలు, గుడ్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. చిన్నారుల పెరుగుదల, ఆరోగ్యంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఐవీఆర్ఎస్ కాల్స్‌కు స్పందించడం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. మునగాకులో ఉండే పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, కుటుంబ ఆహారంలో మునగాకును భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకుని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించాలని రాధమ్మ కోరారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడం, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే పోషణ మహా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

## గోకవరం మండలం ప్రెస్ క్లబ్.అద్యక్షుడు గా కొంగారపు రాజు.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) సెప్టెంబర్ 19::** గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన టీవీ 5 చానల్ రిపోర్టర్ ఈరోజు గోకవరంలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ మీటింగ్ లో కార్యవర్గ సభ్యులు అలాగే ఇతర విలేకరులు ఏకగ్రీవంగా కొంగారపు రాజుని ఎన్నుకున్నారు...ఈ సందర్భంగా తోటి విలేకరులు అందరూ రాజు కి శుభాకాంక్షలు తెలియజేసారూ. ప్రెస్ క్లబ్ యొక్క భవిష్యత్తు. కోసం అలాగే ప్రెస్ క్లబ్లో ఉన్న సమస్యల కోసం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టి తీసుకెళ్లి ప్రతి ఒక్క విలేకర్లు కు ఇళ్ల స్థలాలు వచ్చేలా బాధ్యతగా చూస్తానని హామీ ఇచ్చారు..

## పోడూరులో కొనసాగుతున్న వి అర్ ఎ ల నిరసన ప్రదర్శన.



పోడూరు. ప్రజాజ్యోతి. సెప్టెంబర్19. పోడూరు మండలం లోని వి అర్ ఎ ల నిరసన ప్రదర్శన కొనసాగుతూ నేటికి నాలుగవ రోజుకు చేరుకుంది. సహాయ నిరాకరణలో భాగంగా వి అర్ ఎ లు తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియచేస్తూ బైఠాయించారు. వి అర్ ఎ ల సంఘం అధ్యక్షులుబి ప్రకాశరావు ఉపాధ్యక్షులు కె సూర్య నారాయణ ఆధ్వర్యం వహిస్తున్నారు.

## భద్రత చర్యల్లో భాగంగా!.. అన్నవరం వాగు చప్టాపై సైడ్ వాల్ కు రేడియం స్టిక్కరింగ్!..



**వి.ఆర్.పురం, సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** అన్నవరం,వాగు చప్టపై వరరామచంద్రాపురం, పోలీస్ శాఖ,రక్షణచర్యలు చేపట్టారు.రాత్రివేళల్లో వాహన దారులు ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో రేడియం స్టిక్కర్లు,అంటించారు స్వయంగా వరరామచంద్రాపురం ఎస్సై ఎస్.కె సాధిక్,భద్రత చర్యల్లోభాగంగా ప్రమాదాలు జరగకుండా,నివారణ చర్యలు తీసుకున్నారు.హెల్మెట్,తప్పకుండా ధరించాలని వాహన దారులకు సూచించారు.

## నిర్వాసిత కుటుంబాలకు ఇంటి పట్టాలు అందజేత..



**వేలేరుపాడు : 19 సెప్టెంబర్ వేలేరుపాడు: ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన కుటుంబాలకు శనివారం రెవెన్యూ అధికారులు ఇంటి పట్టాలను అందజేశారు. వేలేరుపాడు మండలం రేపాక గొమ్ము పంచాయతీ పరిధిలోని వేలేరుపాడు సంతబజారు, వేలేరుపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ, ఎర్రబోరు గ్రామాలకు చెందిన 419 కుటుంబాలకు పునరావాసం నిమిత్తం జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో నిర్మించిన ఇళ్లకు సంబంధించిన పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్ పి టీ సీ సభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వాసితులకు వ్యక్తిగత పరిహారం అందించిందని, ఇప్పుడు ఇళ్ళ పట్టాలను పంపిణి చేస్తుందని గుర్తు చేశారు, ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని,, మంచి ప్రభుత్వం అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో నిర్వాసితులు,రెవేన్యూ సిబ్బంది,టీడీపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు శాఖామూరి సంజీవులు, రాధాకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి కోటిపల్లి ముత్యాల రావు, ఉపాధ్యక్షుడు కురిమెళ్ల కృష్ణ, యూత్ లీడర్లు పోషి బాబు, నాగరాజు,అంజిబాబు, టౌన్ ప్రెసిడెంట్ సలీమ్, సంతోష్, జనసేన నాయకులు బి.శివరామ్, చంటి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ అండ

**131 మందికి 56.48 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ.పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**పర్చూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 131 మంది లబ్ధిదారులకు 56.48 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని అన్నారు. అలాంటి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలియజేశారు. వైద్య చికిత్సల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు కొంతమేరకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని అన్నారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ముస్తాక్ అహ్మద్‌ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. మైనారిటీ వర్గాల సంక్షేమం, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. అర్హులైన మైనారిటీ వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనపాల ఆంజనేయులు రెడ్డికి అంతర్జాతీయ అవార్డు

**సామాజిక సేవలకు 'మలేషియా గ్లోబల్ ఇన్‌స్పిరేషన్--2026' పురస్కారం**



**కాకినాడ రూరల్ (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, ఆంధ్రశ్రీ, సేవారత్న అనపాల ఆంజనేయులు రెడ్డికి అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. సామాజిక సేవా రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ 'మలేషియా గ్లోబల్ ఇన్‌స్పిరేషన్--2026' అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక చేశారు. మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం కార్యాలయంలో పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో పి. త్రివిక్రమరావు చేతుల మీదుగా అనపాల ఆంజనేయులు రెడ్డి అవార్డును స్వీకరించారు.బలహీన వర్గాల అభ్యున్నతి, విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, సామాజిక సేవ తదితర రంగాల్లో అనపాల ఆంజనేయులు రెడ్డి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అంతర్జాతీయ పురస్కారాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అనపాల ఆంజనేయులు రెడ్డిని అభినందిస్తూ, సామాజిక సేవలో ఆయన చేస్తున్న కృషి మరెందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం కాకినాడ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.

# పర్యావరణానికి రక్షణ కవచం

**కాలుష్య నియంత్రణపై కఠిన చర్యలు**



**బాపట్ల సెప్టెంబరు 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి** పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, స్థానిక సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు సమష్టిగా బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా కాలుష్య నియంత్రణ చట్టాలను క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం బాపట్ల కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, రిసార్ట్స్ యజమానుల తో నిర్వహించిన అవగాహన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణంతో పాటు ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని కృష్ణయ్య తెలిపారు. ప్లాస్టిక్‌ను కాల్చడం ద్వారా వెలువడే పొగ ప్రమాదకరమని పేర్కొంటూ, వ్యర్థాలను మూలస్థాయిలోనే వేరు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించాలని సూచించారు. పునర్వినియోగానికి అవకాశం ఉన్న పదార్థాలను ప్రత్యేకంగా వేరు చేసి వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. చెత్త సేకరణలో పాల్గొనే పారిశుద్ధ్య సిబ్బందికి కూడా దీనిపై నిరంతర అవగాహన కల్పించాలని సూచించారు. పరిశ్రమలు, రిసార్ట్స్, వాణిజ్య సంస్థలు, వ్యాపార కేంద్రాల నుంచి వెలువడే వ్యర్థాలు, ఉద్గారాల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని చైర్మన్ స్పష్టం చేశారు. పెద్ద, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు నిబంధనలకు అనుగుణంగా వ్యర్థాలను, ఉద్గారాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యర్థాల పునర్వినియోగానికి సంబంధించిన చిన్న పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే సమయంలో నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణను మరింత కఠినతరం చేయడంతో పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కృష్ణయ్య అన్నారు. స్థానిక సంస్థల సహకారంతో గ్రామాల్లో చెత్త, వ్యర్థాల సేకరణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. వ్యర్థా ల సేకరణ, పునర్వినియోగ వ్యవస్థను 2028 నాటికి నూరు శాతం అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లాలో చేపడుతున్న వ్యర్థాల నిర్వహణ చర్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ వివరించారు. బాపట్ల జిల్లాలోని 358 గ్రామ పంచాయతీల పరిధిలో ఇళ్ల వద్దే చెత్తను వేరు చేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. బాపట్ల పట్టణంలో రోజుకు సుమారు 25 టన్నుల చెత్తను సేకరిస్తు న్నామని, రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోనూ రోజుకు సుమారు 25 టన్నుల వ్యర్థాలను సేకరించి జిందాల్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు.జాతీయ, రాష్ట్ర, జిల్లా ప్రధాన రహదారుల వెంట చెత్త వేయడాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బీచ్‌లు, పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, మత్స్యకారులు, స్థానిక ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుతామని చెప్పారు. పర్యాటక, మత్స్య, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, మెప్మా శాఖలు సమన్వయంతో ప్రజల్లో పర్యావరణ చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అంతర్జాతీయ తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యలంక బీచ్‌లో నిర్వహించిన స్వచ్ఛ సాగర్,సురక్షిత సాగర్' తీరప్రాంత పరిశుభ్రత కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు మరో ముందడుగుగా నిలిచింది. నిజాంపట్నం ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్ ఆధ్వర్యంలో కమాండెంట్ జి. సంకేత్‌కుమార్ మిశ్రా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సముద్రతీరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సముద్రంలోకి చేరకుండా అడ్డుకోవడం, పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా సాగింది. తీరప్రాంత పరిశుభ్రత కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రజా ఉద్యమంగా మారాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమాల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, డీపీఓ ప్రభాకర్‌రావు, పర్యాటక శాఖ అధికారి బెనహర్, మత్స్యశాఖ డీడీ గాలి దేముడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఎస్‌జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా ఇన్‌చార్జి అధికారి రాజేష్, రిసార్ట్స్ యజమానుల సంఘం ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి** పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి 21న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి డోన్ నియోజకవర్గంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, వెంటనే డోన్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని "సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ "నాయకులు డిమాండ్ చేశారు.పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని, రైతుల రుణాలను మాఫీ చేసి రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాల పిల్లలకు అన్ని రకాల విద్యా ఫీజులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.కరువు పరిస్థితుల నేపథ్యంలో పశువులకు అవసరమైన పశుగ్రాసాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని, పశువులను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

హంద్రీ-నీవా కాలువ ద్వారా డోన్ నియోజకవర్గంలోని అన్ని చెరువులను నీటితో నింపి భూగర్భ జలాలను పెంచడంతో పాటు, సాగునీరు మరియు తాగునీటి సవ ుస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కరువు ప్రభావంతో ప్రజలు నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో 14 రకాల నిత్యావసర సరుకులను ప్రభుత్వ స్టోర్ల ద్వారా సబ్సిడీ ధరలకు ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అరికట్టేందుకు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి, రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్రం ప్రకటించిన గ్రామీణ ఉపాధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు 2026--27 సంవత్సరానికి రోజువారీ వేతనం రూ.312గా ఉంది; అందువల్ల రూ.600 వేతనం అనేది ఈ ధర్నా ద్వారా చేస్తున్న అదనపు డిమాండ్‌గా ప్రభుత్వం పరిగణించాలని నాయకులు కోరారు.రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, పశు పోషకులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21వ తేదీన సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రధాన డిమాండ్లు:**

- డోన్ నియోజకవర్గాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలి.
- పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50,000 నష్టపరిహారం చెల్లించాలి.
- రైతుల రుణాలు మాఫీ చేసి, మిగిలిన రుణాలను రీషెడ్యూల్ చేయాలి. విద్యార్థుల అన్ని రకాల ఫీజులను మాఫీ చేయాలి.
- పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలి.
- హంద్రీ-నీవా కాలువ ద్వారా డోన్ నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపాలి.
- 14 రకాల నిత్యావసర సరుకులను ప్రభుత్వ స్టోర్ల ద్వారా పంపిణీ చేయాలి.
- వలసలను నివారించేందుకు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని కల్పించాలి.
- వ్యవసాయ కూలీలకు రోజుకు రూ.600 కనీస వేతనం చెల్లించాలి.

21వ తేదీ ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఐ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# యువత భవితకు భరోసా కార్యక్రమం





**డోన్ ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 19**నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యేకోట్ల సుజాతమ్మ,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో వారు నేరుగా ముచ్చటిస్తూ వారి ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలు మరియు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. యువత తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పగా,వాటిని ఆసక్తిగా విన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ భవిష్యత్తు అవకాశాలు, ఉన్నత విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు.యువతే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, ప్రతి యువకుడు, యువతి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగి తన ప్రతిభను సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశారు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే పాసులను కరోనా సమయంలో రద్దు చేశారని వాటిని వెంటనే పునరుదించాలని, జర్నలిస్టుల సంక్షేమంతో పాటు ప్రజా రవాణాకు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరారు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన హెల్త్ స్కీములను జర్నలిస్టులకు వర్తింపజేసేయాల కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గృహ నిర్మాణాలను మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, జర్నలిస్టులకు సహజ మరణానికి ప్రమాద బీమా పథకాన్ని అమలు చేసి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు గతంలో తిరుగుతున్న రైళ్లను ఎత్తివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మళ్లీ రైళ్లను పునర్ ప్రారంభించాలని రైల్వే అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని,ఏపీజేపిఎస్ నాయకులు,వీూ బైరెడ్డి శబరికి ,విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలస రామకృష్ణ ,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సలింద్ర శ్రీనివాసులు, డోన్ మండలాధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, యువత పాల్గొన్నారు,

# చేబ్రోలు రథంపేట వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్





**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** చేబ్రోలు గ్రామం రథంపేటలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో కాకినాడ లోక్‌సభ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొని విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, శాంతి, సౌభాగ్యాలతో ప్రజలందరూ వర్ధిల్లాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, నిర్వాహకులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.పూజా కార్యక్రమాల అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో ఎంపీ పాల్గొన్నారు. భక్తులకు ఆయన స్వయంగా అన్నప్రసాదం వడ్డించి, అనంతరం వారితో కలిసి కూర్చుని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాసరావు, గొల్లప్రోలు రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్, స్థానిక జనసేన పార్టీ నాయకులు అల్లం దొరబాబు, ఒరుగంటి చిన్ని, ఉత్సవ కమిటీ సభ్యులు, జనసైనికులు భక్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు

**ఎటపాకలో సెక్టార్ స్థాయి పోషణ్ మా కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పావని**

**గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం అవసరం మునగాకుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు**





**ఎటపాక, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల కేంద్రంలోని ఎటపాక-1 అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సెక్టార్ స్థాయి పోషణ్ మా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల సీడీపీవో పి. అరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పావని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. గర్భిణీలు తమ ఆరోగ్యంతో పాటు గర్భస్థ శిశువు ఎదుగుదలను దృష్టిలో ఉంచుకుని సమతుల్య ఆహారం తీసుకోవాలని, బాలింతలు తల్లి, శిశువు ఆరోగ్యానికి అనుగుణంగా పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు. ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా వైవిధ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడవచ్చని తెలిపారు. అదేవిధంగా మునగాకులో ఉండే పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్య ప్రయోజనాలపై పావని అవగాహన కల్పించారు. కుటుంబ ఆహారంలో మునగాకును భాగం చేసుకోవడం ద్వారా పలు ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకుని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించాలని సూచించారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడమే పోషణ్ మా కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

## నక్కా సత్యనారాయణ చిత్రపటానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ నివాళి



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ నాయకుడు నక్కా నారాయణమూర్తి తండ్రి నక్కా సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ శనివారం కొడవలి గ్రామంలోని నారాయణమూర్తి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన నక్కా సత్యనారాయణ చిత్రపటానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, సత్యనారాయణ మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే నక్కా నారాయణమూర్తి కుటుంబానికి తన వంతు సహాయంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "గొల్లప్రోలు చైర్మన్ పీఠంపై బీజేపీ కన్ను!"

**"చిట్టా మధుకు ఛాన్స్ ఇవ్వాలంటూ విజ్ఞప్తి!"**



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పదవి అంశం మరోసారి రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. కూటమి భాగస్వామ్య పొత్తు ధర్మంలో భాగంగా గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పదవికి బీజేపీకి అవకాశం కల్పించాలని బీజేపీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు కూటమి నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఠాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో, కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని చిట్టా మధు పేర్కొన్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సామాన్య కార్యకర్తలకు కూడా కీలక పదవుల్లో అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని చిట్టా మధు అన్నారు. బీజేపీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పట్టణంలోని ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు.

**కేంద్ర పథకాలతో గొల్లప్రోలు అభివృద్ధికి ప్రణాళిక**

గొల్లప్రోలు పట్టణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవడమే తమ లక్ష్యమని చిట్టా మధు తెలిపారు. అమృత్ 2.0 వంటి పథకాల ద్వారా తాగునీటి సరఫరా మెరుగుదల, నీటి వనరుల అభివృద్ధి, పార్కులు, పచ్చదనం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయడంతో పాటు, చెరువుల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్‌లు, పట్టణ వీధి వ్యాపారులకు రుణ సదుపాయాలు, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గొల్లప్రోలు మున్సిపాలిటీలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని చిట్టా మధు పేర్కొన్నారు. పేదల గృహాలు, మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. "కూటమి నాయకత్వం నాకు అవకాశం కల్పిస్తే, కూటమి భాగస్వామ్య పార్టీలతో సమన్వయంతో పనిచేస్తూ గొల్లప్రోలు పట్టణ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే చైర్మన్‌గా పనిచేయాలన్నదే నా ఆకాంక్ష అని పార్టీ నాయకత్వం, కూటమి పెద్దలు నా అభ్యర్థిత్వాన్ని సానుకూలంగా పరిశీలించి అవకాశం కల్పించాలని కోరుతున్నాను" అని చిట్టా మధు తెలిపారు. గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ పదవికి బీజేపీకి అవకాశం కల్పించాలన్న చిట్టా మధు విజ్ఞప్తి నేపథ్యంలో కూటమి రాజకీయ వర్గాల్లో దీనిపై ఎలాంటి నిర్ణయం వెలువడుతుందన్నది ఆసక్తికరంగా మారింది..

## ఈవీఎం గోదాములపై కలెక్టర్ తనిఖీ

**సీసీ కెమెరాల నిఘా ఫుటేజీ భద్రతపై ఆదేశాలు**



**బాపట్ల సెప్టెంబరు 19 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతి నిధి)**బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ శనివారం త్రైమాసిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీళ్ల పరిశీలన అనంతరం గోదాముల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈవీఎం తనిఖీ వివరాల నమోదు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, కెమెరాల ఫుటేజీని భద్రంగా భద్రపరచడంతో పాటు గోదాములపై నిరంతర నిఘా కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఇన్‌చార్జి డీఆర్వో లవన్న, బాపట్ల ఆర్డీఓ హరికుమార్, తహసీల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో పోలింగ్ కేంద్రాల తుది జాబితా విడుదల



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు ఎంపీటీసీ, జడ్పీటీసీ 2026 ఎన్నికల పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఈ తుది జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి , డిప్యూటీ ఎమ్.పి.డి.ఓ , మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రానున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల తుది జాబితాను సిద్ధం చేసి, అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల నోటీస్ బోర్డులలో ఉంచినట్లు తెలిపారు. స్థానిక ఓటర్లు, ప్రజా ప్రతినిధులు ఈ జాబితాను గమనించాలని వారు కోరారు.

# గొల్లప్రోలులో అంబరాన్నంటిన వినాయక చవితి నవరాత్రి వేడుకలు

**వీధుల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక సందడి**




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు తో పాటు పరిసర గ్రామాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, కనులపండువగా కొనసాగుతున్నాయి. గణేశ్ నవరాత్రుల పురస్కరించుకుని పట్టణంలోని వీధి లో , ప్రతి కూడలి ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఉత్సవ కమిటీలు, ప్రజలు , యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద భక్తుల కోలాహలం అంబరాన్నంటుతోంది. రంగురంగుల విద్యుత్ దీపాల కాంతులు, వినూత్న రీతుల్లో తీర్చిదిద్దిన మండపాలు అలంకరణలు పట్టణానికి సరికొత్త రూపాన్ని తీసుకువచ్చాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, విశేష హారతులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ నిరంతరాయంగా సాగుతోంది. ఆధ్యాత్మిక వాతావరణం పీక్స్‌కు..పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విగ్రహాలు, విభిన్న రూపాల్లో కొలువుదీరిన లంబోదరుడి రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రాత్రి వేళల్లో భక్తిరంజని కార్యక్రమాలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు మండపం వద్ద ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్థానిక యువత, మహిళలు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పలు చోట్ల నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలకు సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. నిత్యం భక్తిపాటల మారుమోత, భక్తుల జయజయధ్వానాలతో గొల్లప్రోలు పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పీక్స్‌కు చేరింది. నిమజ్జన మహోత్సవానికి వినాయక నవరాత్రులు ముగింపు దశకు చేరుకుంటుండటంతో, నిర్వాహకులు రానున్న నిమజ్జన మహోత్సవానికి కూడా ఏర్పాట్లు , శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఈ ఏడాది గొల్లప్రోలు చరిత్రలోనే నిలిచిపోయేలా వినాయక ఉత్సవాలు జరుగుతుండటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గోవర్ధన్‌రెడ్డి కుటుంబానికి శివన్నారాయణ పరామర్శ



**బాపట్ల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల గోవర్ధన్‌రెడ్డి సతీమణి చీరాల వెంకటేశ్వరమ్మ మృతి పట్ల జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెంకటేశ్వరమ్మ మృతివార్త తెలుసుకున్న ఆయన గోవర్ధన్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో గోవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంకటేశ్వరమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన నాయకులు జిడుగు రాజేష్, మాధురి, ఇక్కుర్తి చక్రపాణి, చల్లపల్లి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న పిఠాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పిఠాపురం(ప్రజా జ్యోతి)**లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కాకినాడ దృష్టి కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21వ తేదీ సోమవారం పిఠాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ టి. కరుణ్ రాజు కామేశ్వరరావు ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. పిఠాపురంలోని సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం పెట్రోల్ బంక్ ఎదురుగా సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచిత శిబిరంలో నిపుణులైన వైద్యులచే అన్ని రకాల కంటి సమస్యలకు ఉచితంగా పరీక్షలు చేసి, తగిన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమని నిర్ధారణ అయిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు వెల్లడించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు, ముఖ్యంగా వృద్ధులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరారు. శిబిరానికి వచ్చే వారు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తీసుకురావాలని సూచించారు. పిఠాపురం, దాని పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జయప్రదం చేయాలని లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రతినిధులు పిలుపునిచ్చారు.



## ఎమ్మిగనూరు ఏపీడబ్ల్యూజేఎఫ్ తాలూకా అధ్యక్షుడిగా షబ్బీర్ ఏకగ్రీవ ఎన్నిక



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి ):** ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 4వ మహాసభలో భాగంగా ఎమ్మిగనూరు తాలూకా నూతన అధ్యక్షుడిగా షబ్బీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలు జిల్లా పరిషత్ భవనంలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలో ఈ ఎన్నిక జరిగినట్లు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ప్రకటించారు. షబ్బీర్ మాట్లాడుతూ.. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా నాయకత్వానికి, ఎమ్మిగనూరు నియోజకవర్గ జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చేస్తామన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రజాసేవకుల తరుపున!..

**కళారూపాలతో ప్రచారం!..**

**పి.ఎన్.ఎం జిల్లా కార్యదర్శి ఐ.వి!..**




**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను చైతన్యం చేయడానికి కళారూపాలను ఆయుధంగా ఉపయోగించి, ప్రజా నాట్య మండలి పనిచేస్తుందని, పి.ఎన్.ఎం, పోలవరం జిల్లా కార్యదర్శి ఐ.వి. అన్నారు. శనివారం సి.హెచ్ సుబ్బారావు, అధ్యక్షతన జరిగిన వరరామచంద్రాపురం,మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా సేవకులుగా ఉండి, నీతి నిజాయితీగా ప్రజల్లో మమేకమై పని చేస్తున్నటు వంటి నిస్వార్ధపరులను, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రజా నాట్యమండలి, కళారూపాలు తయారుచేసి ప్రచారం చేస్తుందని,ఐ.వి.ఈ సందర్భంగా అన్నారు.ఈకార్యక్రమంలో పి.ఎన్.ఎం, మండల కార్యదర్శి సి.హెచ్.పవన్,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సోయం చినబాబు, ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు కారం కన్నారావు, ఆసు లక్ష్మయ్య, డి. అచ్యుతరావు,సున్నం నరసయ్య, శిరీష,వూకే రాజు, రామ్ చరణ్, సంజయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న-చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:సెప్టెంబర్ 19:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: హిందూ పురం మండలం చౌళూరు గ్రామంలోని పలు నిమర్జనం కార్యక్రమంలో కమిటీ సబ్యుల ఆహ్వానం మేరకు రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి స్వామివారి ప్ పూజా కార్యక్రమం మరియు నిమర్జనంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ నంజప్ప లోకేష్ రెడ్డి బంధార్లపల్లి గంగాధరప్ప గంగాధరప్ప పైగేరి నాగరాజు బొమ్మన్నగారి శివ వాసు తదితరులతో పాటు గ్రామ మహిళలు కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అకీరానందన్ పేరు మీద భోజనాల ఏర్పాటు!..

**సేవాకార్యక్రమాలు నిర్వహిస్తాం!..**

**పవన్ కళ్యాణ్,జ్యోతి దంపతులు!..**



**వి.ఆర్.పురం,సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** డబ్బు లుంటే పక్కోన్ని కూడా పట్టించు కోని ఈ రోజుల్లో అతి సామా న్య కుటుంబం నుండి వచ్చిన కష్టం తెలిసిన పెడపెట్ల పవన్ కళ్యాణ్, జ్యోతి, దంపతులు, వారి చిన్నారి ముద్దుల కొడుకు అకీరా నందన్, పేరుమీద సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. పుట్టినరోజు పురస్కరించుకుని ప్రభుత్వ వైద్య ఆరోగ్య ఆసుపత్రిలో పాలు, పండ్లు, బ్రెడ్లు,పంపిణీ చేశారు.అలాగే శు క్రవారం,రాత్రి సీతంపేట గ్రామంలో అకీరా నందన్, పేరుమీద భోజనాలు ఏర్పాటుచేసి దంపతులు ఇద్దరూ దగ్గరుండి వడ్డించారు. ఇంతకీ అకీరా నందన్, మొదటి పుట్టినరోజు కావడం విశేషం. కొడుకంటే వారికి ప్రాణం, ఎంతో అల్లారు ముద్దుగా ఆ అబ్బాయిని చూస్తున్నారు. అకీరానందన్ పేరుమీద భోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురుపాల్గొని భోజనాలు స్వీకరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ,అకీరా నందన్ పేరు మీద ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారాపలువురికి భోజనం అందించడం, సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని కలిగిస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.ప్రతీ ఏటా మా కుమారుడు అకీరా నందన్ పేరుమీద సేవా కార్యక్రమాలు చేస్తామని దంపతులు పెడపెట్ల పవన్ కళ్యాణ్,జ్యోతి, దంపతులు ప్రజాజ్యోతి ప్రతినిధికి వివరించారు.

# ఎల్లార్తిలో 'స్వచ్ఛ రథం' పల్లెబాట

**డ్రైనేజీ సమస్యకు పరిష్కారం..**

**స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన**

**స్వర్ణాంధ్ర నిర్మాణమే లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం**

**హొళగుంద, సెప్టెంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్ -** స్వచ్ఛత,పరిశుభ్రతతో పల్లెల అభివృద్ధికి బాటలు వేయాలనే లక్ష్యంతో చేపట్టిన స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమం హొళగుంద మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ముమ్మరంగా కొనసాగింది. ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆదేశాలతో గ్రామ పారిశుధ్య సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.

**డ్రైనేజీ సమస్యకు పరిష్కారం**

ఎల్లార్తి గ్రామంలో ప్రజలకు ఇబ్బందిగా మారిన డ్రైనేజీ సమస్యను టీడీపీ సీనియర్ నాయకుడు బోయ మల్లికార్జున దగ్గరుండి పరిశీలించారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టి, గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా గ్రామంలో వ్యర్థాల సేకరణ, పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే సరుకులను పంపిణీ చేశారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

ప్రజలు నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమని టీడీపీ నాయకులు తెలిపారు. "ప్రజా సమస్యే మన సమస్య" అనే నినాదంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**పరిశుభ్రమైన పల్లెలతోనే స్వర్ణాంధ్ర నిర్మాణం**

సాధ్యమవుతుందని, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు ఎల్లార్తి చిదానంద, టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ నివారణతోనే పర్యావరణ పరిరక్షణ స్వచ్ఛ భారత్ మనందరి లక్ష్యం

**: నాగిరెడ్డి సతీష్ రావు.**





**ద్రాక్షారామ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):**డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో "స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ భారత్" కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ భారత్,ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ ను నివారిద్దాం--పర్యావరణాన్ని కాపాడుదాం, "స్వచ్ఛ భారత్ మన లక్ష్యం" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ నివారణపై బీజేపీ నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి సతీష్ రావు,మండల బీజేపీ అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పుల్లెల రామమూర్తి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ మన దైనందిన జీవన విధానంలో నిత్యావసర వస్తువుగా మారిపోయిందని, అయితే ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వీలైనంత వరకు పూర్తిగా నివారించాలని కోరారు. పరిశుభ్రమైన గ్రామాలు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రజలందరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయిం చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలి!..

**రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు అందించాలి!..**

**ఐద్వా మహిళా సంఘం!..**






**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**నిత్యావసర సరుకుల ధరలురోజురోజుకూ పెరిగి పోతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రభారం పడుతోందని, పెరిగినధరలను వెంటనే తగ్గించి,రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు.ఈమేరకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శనివారం రేఖపల్లి జంక్షన్ నుంచిర్యాలీ, మానవహారం, నిర్వహించి అనంతరం తహాసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకురాలు సి.హెచ్. రమణి, మాట్లాడుతూ,నిత్యావసర సరుకులధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య కుటుంబాలు కనీస ఆహారం కూడాతీసుకోలేని పరిస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గుడ్డు ధర రూ.8కు చేరిందని, కందిపప్పు, చింత పండు, వంటనూనె, ఉల్లిపాయలు కూరగాయల ధరలు పెర గడంతో మహిళలపై ఆర్థిక భారం మరింత పెరిగిందన్నారు. పెరిగిన ధరలను నియంత్రించడంతో పాటు రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కారణంగా మహిళలు పౌష్టికాహారం తీసుకోలేక, రక్తహీనత వంటి సమస్యలతో బాధపడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ధరల నియంత్రణకు చర్యలుచేపట్టి పేదలకు అందుబాటులో నిత్యావసర సరుకులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు పార్వతి,మండల కార్యదర్శి రమాదేవి, దారమ్మ, పులిబద్రమ్మ, మాజీ సర్పంచ్ గొర్రె శ్రీదేవి, అచ్చమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ పని తీరును నిరసిస్తూ సోమవారం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడికి పిలుపు

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు- జి శివకుమార్**



**బ్రహ్మంగారిమఠం - ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19** బ్రహ్మంగారి మఠం మండల తహసీల్దార్ చర్యలను నిరసిస్తూ సోమవారం (21వ తేదీ) బద్వేల్ ఆర్డీవో కార్యాలయం ముట్టడికి పిలుపుని స్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి. శివకుమార్ తెలిపారు.శనివారం లింగాలదిన్నెపల్లె ఎస్టీ కాలనీకి చెందిన అసైన్డ్ బాధితులు చేపట్టిన రిలే దీక్ష 5వ రోజుకు చేరింది. ఈ దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ పేదలను వారి సొంత భూముల్లోకి దిగనీయకుండా అడ్డుకోవడంలో చూపిస్తున్న ఉత్సాహాన్ని, మండలంలో జరుగుతున్న భూ కబ్జాలను అడ్డుకోవడంలో తహసీల్దార్ చూపించడం లేదని విమర్శించారు. గత 5 రోజులుగా ఎస్టీ కాలనీవాసులు తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్షలు చేస్తున్నా తహ సీల్దార్ కనీసం స్పందించడం లేదని, తనకు సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మండలంలో విచ్చలవిడిగా కబ్జాలు - తహసీల్దార్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారం మండ లంలో భూ కబ్జాలు విచ్చలవిడిగా జరుగుతున్నా తహసీల్దార్ ఏ ఒక్క అంశంపైనా స్పందించడం లేదని ఆయన మండిపడ్డారు. మండల కేంద్రంలోని స్మశానంలో మట్టిని ట్రాక్టర్లతో తోలుకు పోతున్నట్లు పత్రికల్లో, సోషల్ మీడియాలో ఆధారాలతో వార్తలు వచ్చినా పట్టించుకోలేదని,అదే స్మశానంలో కొంత స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టి, వాగును పూడ్చివేసినా చర్యలు లేవని,గత 2 రోజులుగా రేకలకుంట రెవెన్యూ పొలంలో కొండలను చదును చేస్తున్నా చూడటం లేదని,గడచిన 3 నెలల్లో పలుగురాళ్లపల్లె రెవెన్యూ పొలం 1938 సర్వే నంబర్ లో దాదాపు 100 ఎకరాల భూమిని 4, 5 మంది కబ్జా చేసినా, చిట్టిపాయలో పేదలకు చెందాల్సిన భూములు కబ్జా చేసి బోర్లు వేసినా, నరసన్నపల్లె పై భాగాన విచ్చలవిడిగా భూములు చదును చేస్తున్నా, కొండువారిపల్లె దగ్గర దాదాపు 50 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. మండలంలో ఇంత జరుగుతున్నా స్పందించడం లేదంటే తాను అధికారినన్న విషయం మర్చిపోయి ఉండాలని, లేదా కబ్జాదారుల నుండి కుప్పలు తెప్పలుగా డబ్బులు వచ్చి ఉండాలని ఘాటుగా విమర్శించారు. అవినీతికి, కబ్జాదారులకు అడ్రస్ గా తహసీల్దార్ కార్యాలయం మారిపోయిందని, ఉదయం నుండి రాత్రి వరకు కబ్జాదారుల పనులే జరుగుతున్నాయని, పేదవాడి ఆక్రందనలు పట్టించుకునే వారే లేకుండా పోయారని అన్నారు. లింగాలదిన్నెపల్లె ఎస్టీ వాసుల సమస్యను విచారణ చేయకుండా, దానికి రెండు మూడు గ్రామాలతో లింకు పెట్టి ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వారి అనుభవంలోని భూములను వారికే పంపిణీ చేసి ఆన్ లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్, అసైన్డ్ భూముల రక్షణ కమిటీ కన్వీనర్ ఆంజనేయులు, సభ్యులు వెంకటకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నెల్లిపాక స్వర్ణ గ్రామ ఉద్యోగుల యూనియన్‌కు నూతన కార్యవర్గం

ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ

ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ధ్యేయమని వెల్లడి



**ఎటపాక, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా నెల్లిపాక మండల స్వర్ణ గ్రామ ఉద్యోగుల యూనియన్ నూతన మండల స్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమష్టిగా కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా మడకం లక్ష్మణ్ కోయ (వెల్ఫేర్ అసిస్టెంట్), ఉపాధ్యక్షులుగా సవలం సునీత (మహిళా పోలీస్), జనరల్ సెక్రటరీగా బొక్కిలి నారాయణ, జాయింట్ సెక్రటరీగా సవలం మహేష్ (ఇంజనీరింగ్ అసిస్టెంట్), ట్రెజరర్‌గా సవలం నాగరాజు (విలేజ్ సర్వేయర్), సోషల్ మీడియా కన్వీనర్‌గా పురుషోత్తం ప్రతాప్ (వెటర్నరీ అసిస్టెంట్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. నెల్లిపాక మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న స్వర్ణ గ్రామ ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ యూనియన్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉద్యోగ సోదరులకు, ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నెల్లిపాక (ఎటపాక) మండలానికి చెందిన పలువురు స్వర్ణ గ్రామ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 4వ రోజు కొనసాగుతున్న వీఆర్ఏల నిరసన



**కంబదూరు సెప్టెంబర్:19 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కంబదూరు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏలు శుక్రవారం కార్యాలయం ఎదుట 4వ రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ తమకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నామినీలను వీఆర్ఏలుగా నియమించడంతో పాటు, కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## పురోహితునికి ఘన సత్కారం

- నాలుగు దశాబ్దాలుగా విశిష్ట సేవలు
- వినాయక నవరాత్రుల సందర్భంగా ఘనంగా సన్మానం



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలంలోని తండ్యాం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో వినాయక నవరాత్రుల సందర్భంగా పురోహితుడు గన్నవరపు రాంబాబును శు క్రవారం ఘనంగా సత్కరించారు. గత నాలుగు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక, పౌరోహిత్య సేవల ను అందిస్తున్న రాంబాబు సేవలను గుర్తించి ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు మేదరమెట్ల శ్యాంసుందరరావు, వెలిచేటి లక్ష్మినారాయణ, మేదరమెట్ల రాంబాబు, కృష్ణారావు తదితరులు రాంబాబుకు దుశ్శాలువ కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు.

## తిప్పన్న చౌదరి మృతికి నివాళులర్పించిన, కరణం రామ్మోహన్ చౌదరి

**కంబదూరు సెప్టెంబర్:19(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామానికి చెందిన తిప్పన్న చౌదరి, మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి విపక్షనేత కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మృతుని నివాసానికి చేరుకొని ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొని నివాళులుర్పించారు.



# చేబ్రోలు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ మాసం' కార్యక్రమం





**ఆరోగ్యవంతమైన కుటుంబాలే రేపటి ఆరోగ్య సమాజానికి పునాది: సీడీపీఓ దుర్గాదేవి**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని 14వ నంబర్ అంగన్వాడీ కేంద్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిణి సీహెచ్.ఎస్.కె. దుర్గాదేవి ఆధ్వర్యంలో 'పోషణ మాసం' కార్యక్రమాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల తల్లులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిణి దుర్గాదేవి మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ ప్రోటీన్లు కలిగిన పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రోటీన్ల వల్ల కలిగే ప్రయోజనాలను, ఒకవేళ శరీరానికి ప్రోటీన్లు అందకపోతే వచ్చే ఆరోగ్య నష్టాలను ఆమె తల్లులకు క్షుణ్ణంగా వివరించారు. ఆరోగ్యవంతమైన కుటుంబం ఉంటేనే, రేపు దేశం ఆరోగ్యవంతమైన సమాజంగా అభివృద్ధి చెందుతుందని, అందుకోసం ప్రతి ఒక్కరూ పోషక ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న తాజా వేడి భోజనం, రోజువారీ మెనూ, అందులోని పోషక విలువల గురించి ఆమె వివరించారు. ఇదే వేదికపై అంగన్వాడీ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, సభ్యుల బాధ్యతలను వివరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం బలోపేతం కావడం కోసమే ప్రభుత్వం ఈ కమిటీలను ఏర్పాటు చేసిందని సీడీపీఓ తెలిపారు. ఈ కమిటీలో సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్తలతో పాటు, 3 నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు, స్కూల్ కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళలు ఉంటారని చెప్పారు. కమిటీ సభ్యులందరూ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే అన్ని కార్యక్రమాలకు హాజరవుతూ, కేంద్రాల అభివృద్ధికి, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని దుర్గాదేవి కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, గ్రామ తల్లులు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో స్వచ్ఛతపై విస్తృత అవగాహన నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్

**బేతంచెర్ల, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)** స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ--2026 లో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని వివిధ వార్డులు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని ప్రజలకు సూచించారు. ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికి అందించాలని అవగాహన కల్పించారు. ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించడం ద్వారా వ్యాధుల నివారణకు సహకరించాలని సూచించారు. రోడ్లు, మురుగు కాలువల్లో చెత్త వేయరాదని, చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలను హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ డి. హరి ప్రసాద్ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రజల నిత్య జీవితంలో భాగం కావాలని అన్నారు. పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి తదితర నాలుగు రకాలుగా వేరు చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్లు, మురుగు కాలువల్లో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించాలని, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతోనే బేతంచెర్లను పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దగలమని కమిషనర్ డి. హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# పిఠాపురం అభివృద్ధికి భారీ అడుగు.. రూ.1,500 కోట్ల పనులకు శ్రీకారం

**రెండు రోజుల పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**పిఠాపురం, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరో కీలక అడుగు వేయనున్నారు. సోమవారం నుంచి రెండు రోజులపాటు నియోజకవర్గంలో పర్యటించనున్న ఆయన.. దాదాపు రూ.1,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పర్యావరణ పరిరక్షణ, తీర ప్రాంత రక్షణ, మత్స్యకారుల సంక్షేమం, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ పలు కీలక కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

**నాగులాపల్లి మంచినీటి పథకం ప్రారంభం**

సోమవారం ఉప్పాడ కొత్తపల్లి, పిఠాపురం రూరల్ మండలాల పరిధిలోని సుమారు 52 ఆవాసాల్లో 97 వేల మందికి తాగునీరు అందించేలా ఆధునీకరించిన నాగులాపల్లి సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని ప్రారంభించనున్నారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ పథకాన్ని రూ.9.59 కోట్లతో ఆధునీకరించినట్లు అధికారులు తెలిపారు.

**పీఠికాపుర వనం అందుబాటులోకి**

పిఠాపురం పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పచ్చదనం పెంపునకు చేపట్టిన 'పీఠికాపుర వనం'ను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే చందుర్తి--తాటిపర్తి బీటీ రోడ్డు, సుందరీకరించిన ఎఫ్.కె. పాలెం మైసమ్మ చెరువులను ప్రారంభించనున్నారు. మంగళవారం జరిగే బహిరంగ సభలో వందల కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో ప్రధానంగా రూ.307 కోట్లతో మల్టీ విలేజ్ స్కీం, రూ.200 కోట్లతో పిఠాపురం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.80 కోట్లతో గొల్లప్రోలు వాటర్ వర్క్స్, అమృత్ 2.0 నిధులతో పిఠాపురం మున్సిపాలిటీ వాటర్ వర్క్స్, రూ.100 కోట్లతో రహదారి పనులు, రూ.118 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జి, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి పనులు ఉన్నాయి. మత్స్యకారులకు భరోసా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల భద్రతకు అధునాతన లైఫ్ జాకెట్లు, డ్రై ఫిష్ యూనిట్లు, ఐస్ బాక్సులతో కూడిన మోటార్ సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. మత్స్యకారుల జీవనోపాధి, భద్రతకు మరింత తోడ్పాటు అందించేలా చర్యలు చేపట్టనున్నారు.






**మహిళా సంఘాలకు రూ.120 కోట్ల రుణాలు**

మహిళల ఆర్థిక స్వావలంబనకు ఊతమిచ్చేలా సెర్ప్, మెప్మా సహకారంతో స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాలను అందజేయనున్నారు. అదేవిధంగా 89 మంది లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేసి వారి భూ హక్కులకు భరోసా కల్పించనున్నారు. రెండు రోజుల పర్యటనలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు, భవిష్యత్‌లో చేపట్టనున్న కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ పర్యటనతో పిఠాపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని అధికారులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పుష్పానందం అనారోగ్యంతో మృతి.

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ. కాశీపట్నం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు దొండపర్తి పుష్పానందం కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నాడు స్వగ్రామం కాశీ పట్టణంలో మృతి చెందారు. పుష్పానందం తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా. నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నుంచి నేటి వరకు పార్టీ కోసం పని చేసి నేడు నేడు ప్రాణాలు విడిచారు నాయకుడు మరణంతో తెలుగుదేశం పార్టీలో త్రీవలో విషాదం అలుముకుంది మరణ విషయం తెలుసుకున్న మండల నాయకులు హటావోటీన మృతదేహం వద్దకు చేరుకొని నివాళు లర్పించారు.



# కుమ్మరపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్.





**రామాపురం, సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, డిజిటల్ విద్యా సదుపాయాల వినియోగాన్ని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి విద్యా ప్రమాణాలను తెలుసుకున్నారు. గణితం, ఆంగ్లం సబ్జెక్టుల్లో విద్యార్థుల అవగాహనను పరీక్షించారు. గణిత సమస్యలను విద్యార్థులకు అందించి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారో పరిశీలించారు. అదేవిధంగా ఆంగ్లంలో ఇచ్చిన వాక్యాలను వివిధ కాలాల్లోకి మార్చే విధానంపై విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును పరిశీలించిన కలెక్టర్, దాని ద్వారా విద్యార్థులకు బోధన జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. డిజిటల్ బోర్డు నిర్వహణ, వినియోగంపై ఉపాధ్యాయులకు ఉన్న అవగాహనను కూడా పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యాబోధనలో సమర్థవంతంగా వినియోగించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల పై మరింత దృష్టి సారించి వెనుకబడిన సబ్జెక్టుల్లో మెరుగుపడే విధంగా కృషి చేయాలని ఈ విషయమై ఉపాధ్యాయులు అలసత్వం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ పనులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై వివరాలను సేకరించి సమగ్ర నివేదికను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పదో తరగతి విద్యార్థులకు నిరంతరం అభ్యాసం కల్పిస్తూ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, తాసిల్దారు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయాలని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పిలుపు





**కాకినాడ, (ప్రజా జ్యోతి)** ఈ నెల 21, 22 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్నారు ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు, పార్టీ శ్రేణుల సమన్వయంపై చర్చించేందుకు కాకినాడలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రెండు రోజుల పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 22న పిఠాపురంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ఈ సభకు ప్రజలు, జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, కౌడా చైర్మన్ తలాటం సత్య, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, జనసేన పార్టీ మహిళా నాయకురాలు డాక్టర్ బుర్రా దివ్యరాజ్, నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లతో లక్ష్మీ గణపతికి కనువిందైన అలంకరణ








**ఇల్లందు :** రూ.2.40 లక్షల నోట్లతో ప్రత్యేక శోభ.. మద్రాస్ తండాలో భక్తులను ఆకట్టుకుంటున్న లక్ష్మీ గణపతి టేకులపల్లి, సెప్టెంబర్ 19: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామంలో లక్ష్మీ గణపతికి నిర్వహించిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సేవాలాల్ సేన వినోద్ నాయక్, స్టార్ బాయ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి వినూత్న రీతిలో అలంకరణ చేపట్టారు. వినాయకుడి విగ్రహాన్ని కరెన్సీ నోట్లతో అత్యంత ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు కనువిందు చేశారు. ఈ ప్రత్యేక అలంకరణ కోసం సుమారు రూ.2 లక్షల 40 వేల విలువైన కరెన్సీ నోట్లను వినియోగించినట్లు నిర్వాహకులు తెలిపారు. లక్ష్మీదేవి అనుగ్రహానికి ప్రతీకగా భావించే విధంగా గణపతికి చేసిన ఈ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులను ఆకట్టుకుంటున్న ప్రత్యేక అలంకరణ : మద్రాస్ తండాలో ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతిని దర్శించుకునేందుకు గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కరెన్సీ నోట్లతో అలంకరించిన గణపతిని చూసి భక్తులు ప్రత్యేకంగా ఆకర్షితులవుతున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నారు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు స్టార్ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులు చేస్తున్న ఏర్పాట్లపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. వినూత్న ఆలోచనతో లక్ష్మీ గణపతికి ప్రత్యేక అలంకరణ చేపట్టి భక్తులను ఆకట్టుకుంటున్న స్టార్ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## ఆదిదేవుడు గణేషుని దీవెనలే మనందరికి మార్గదర్శకం

**- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.**



**భద్రాది కొత్తగూడెం :** పాల్వంచలో శనివారం పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల శుక్రవారం రాత్రి జరిగిన లక్ష్మీగణపతి అవతారంలో 1.50 కోట్ల కరెన్సీ నోట్ల అలంకరణను సందర్శించిన కొత్వాల దంపతులు ఆదిదేవుడు గణేషుని దీవెనలే సకల మానవాళికి మార్గదర్శకం అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల, పాతపాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు పాల్గొన్నారు. పట్టణం లోని రజక వీధిలో, అయ్యప్పనగర్, సబ్‌స్టేషన్ ఏరియా, బొల్లోరిగూడెం, రాంనగర్ ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1.50 కోట్ల రూ॥ల తో అలంకరించిన లక్ష్మీ గణపతి అవతారాన్ని సందర్శించిన కొత్వాల పాల్వంచ బాపూజీనగర్‌లో కాపుసంఘం ఆధ్వర్యంలో, హస్కూల్ రోడ్‌లో ఏకదంత ఆధ్వర్యంలో 1.50 కోట్ల రూ॥ కరెన్సీతో అలంకరించిన మండపాలను శుక్రవారం రాత్రి కొత్వాల దంపతులు సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గణేషుని పూజిస్తే, సకల శుభాలు జరగతాయని ఆశించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య , కొండం వెంకన్నగౌడ్, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, అన్వర్, సురేష్, బెతంశెట్టి విజయ్, వెంకట్, బబ్లూ, పిలక రమేష్, బూసి శ్రీను, శంకర్ రావు, శోభన్ బాబు , తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

- హిందీ భాష దేశ ప్రజలను ఏకం చేసే వారధి
- ప్రధాన ఉపాధ్యాయురాలు ఏం వాగ్దేవి




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 14 హిందీ దివస్‌ను పురస్కరించుకు నిశనివారం నాడు హిందీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. వాగ్దేవి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హిందీ భాష ప్రాముఖ్యతను, దాని మాధుర్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "హిందీ మన దేశంలో అత్యంత విస్తృతంగా మాట్లాడే భాషల్లో ఒకటి అని భిన్న భాషలు, సంస్కృతులు కలిగిన ప్రజలను పరస్పరం అనుసంధానం చేయడంలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తోందన్నారు.. హిందీ దివస్‌ను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న నిర్వహించుకోవడం ద్వారా హిందీ భాష గొప్పతనాన్ని, ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు భాషల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించుకోవాలన్నారుహిందీ భాషలోని తియ్యదనం, సాహిత్య సంపద ఎంతో విశిష్టమైనవి. విద్యార్థులు హిందీని కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా, జ్ఞానాన్ని విస్తరించుకునే భాషగా అభ్యసించాలి" అని అన్నారు. అనంతరం పాఠశాల హిందీ భాషా ఉపాధ్యాయులు, విద్యార్థులు హిందీ భాష గొప్పతనం, ప్రత్యేకత, ప్రాధాన్యతపై ప్రసంగించారు. హిందీ దివస్ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, హిందీ భాషా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ.



**ముత్తుకూరు ,సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నంద మూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్య క్రమం ఘనంగా కృష్ణపట్నం గ్రామంలో జరిగింది. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి శనివారం అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంతో పాటు నిర్వహించవలసిన పనులకు శంకుస్థాపన చేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేశారు. విగ్రహ దాతగా రాగాల ఉండడం సంతోష కరమైన విషయమని ఎమ్మెల్యే అభినందించారు. నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు

## థర్మల్ కేంద్రానికి జాతీయ అవార్డు.

ప్రాజెక్టు సీఈవో జన్మే జయ మహా పాత్ర.



**ముత్తుకూరు, సెప్టెంబర్ 19( ప్రజా జ్యోతి)** ప్రైవేట్ థర్మల్ విద్యుత్ కేంద్రం అయినటువంటి ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ కు ప్రతిష్టాత్మకమైన సిఐఐ జాతీయ అవార్డు వచ్చిందని ప్రాజెక్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్ర శనివారం తెలిపారు. హైదరాబాద్లో జరిగిన సిఐఐ 27వ జాతీయ ఇంధన నిర్వహణ ప్రక్రియలో తమ ప్రాజెక్టు ఇంధన సామర్థ యూనిట్ అవార్డును అందుకుందన్నారు. ప్రాజెక్టు తరఫున బివి శ్రీనివాస్, రవీంద్ర జోషి, తిరుమురుగన్ తీసుకున్నారని సీఈఓ పేర్కొన్నారు

## తాగునీటి సమస్య పరిష్కారాలని రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు



**రాయచోటి సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డు వేంపల్లి రాయచోటి జాతీయ రహదారి రోడ్డుపై ఉన్న పాత గొల్లపల్లిలో గత కొంతకాలంగా తీవ్రమైన తాగునీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు, ఉన్న స్కీమ్ బోరు అడుగంటి పోవడంతో తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గ కేంద్రానికి పూత వేట దూరంలో ఉన్న పాత గొల్లపల్లెలో సమస్య అంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు అన్నారు శనివారం స్థానిక మహిళలతో కలిసి రోడ్డుపై కాళీ బిందెలతో బైఠాయించారు.

## రుద్ర సేన యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల మహోత్సవం లో పాల్గొన్న ముఖ్య అతిథులు డాక్టర్ కిరణ్ కుమార్ కొత్త వెంకటేశ్వర్లుడిప్యూటీ మేయర్ లలిత కుమారి.







**భద్రాది కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పాల్వంచ రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో నటరాజ్ సెంటర్లో లిటిల్ స్కూల్ ఆవరణంలో వినాయక నవరాత్రుల మహోత్సవంకార్యక్రమం లో అన్న సంతర్పణ కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్య అతిథులు కొత్త వెంకటేశ్వర్లు డాక్టర్ కిరణ్ కుమార్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి మరియు కార్పొరేటర్స్ పాల్గొని హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న ఈ వినాయక చవితి అందరి కుటుంబాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆ విఘ్నేశ్వర స్వామిని అనుగ్రహం హిందూ ముస్లిం కుటుంబాల్లో అష్టైశ్వర్యాలు భోగభాగ్యాలు కలగాలని వారు కోరుకున్నారు ఈ వినాయక నవరాత్రుల్లో హిందువులు ముస్లింలు యువకులు పాల్గొనడం ఎంతో సంతోషమని అన్నారు రుద్ర సేన యూత్ లో ముస్లిం యువకులు పాల్గొనడం కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న అందుకు ఎంతో సంతోషంగా ఉందని డిప్యూటీ మేయర్ లలిత కుమారి అన్నారు వినాయక నవరాత్రు లో భాగంగా ఆరో రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి మమ్మల్ని ముఖ్య అతిథులుగా పిలవడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని డిప్యూటీ మేయర్ సంతోష వ్యక్తం చేశారు  అలాగే 58వ డివిజన్ కార్పొరేటర్ దావూద్ ఈ యొక్క రుద్ర సేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులు కార్యక్రమానికి నన్ను ముఖ్యఅతిథిగా పాల్గొనే అవకాశం కల్పించిన రుద్రసేన యూత్ వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు నవరాత్రుల్లో భాగంగా ఆరో రోజున అన్నదాన కార్యక్రమానికి ఆహ్వానించిన రుద్రసేన యూత్ ని అభినందిస్తూ కొత్త వెంకటేశ్వర్లు గారు ఈ రోజుల్లో కూడా కులమతాలకు అతీతంగా నవరాత్రులు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అలాగే డాక్టర్ కిరణ్ కుమార్ గారు ఈ రుద్ర సేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులు కు రుద్రసేన యూత్ లో నాకు గౌరవ అధ్యక్షులు పాత్ర ఇచ్చినందుకు రుద్రసేన యూత్ కు అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క అన్నదాన కార్యక్రమంలో పాల్వంచ పట్టణంలోని నలుమూలల నుంచి సుమారు నాలుగు నుంచి ఐదు వేలమంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వినాయక నవరాత్రుల్లో భాగంగా అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఒక కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క భక్తులకు రుద్రసేన యూత్ వినాయక నవరాత్రుల విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు

# ఆదర్శ్ నగర్ గణనాథ మండపం వద్ద సేవా సంకల్ప్ అభియాన్...



చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ...



**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ యూత్ అసోసియేషన్ గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, వెయ్యి మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా  సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా చింతకింది గోవర్ధన్ గౌడ్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇది ఆదర్శంగా తీసుకుని బిజెపి నాయకులు, మోడీ అభిమానులు వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం చింతకింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ పేరిట అన్న ప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు.  ఆదర్శ్ నగర్ కాలనీ యూత్, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్, ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపాల వద్ద దాదాపు 6 వెల మందికి పైగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్రరావు, నాగేశ్వరరావు, రంగా గౌడ్, బెజగం కేశవులు, పుట్ట వినయకుమార్ గౌడ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ నాయి, రవీందర్ రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాసరావు, అరుణ్ గౌడ్, దాకయ్య గౌడ్, కృష్ణ, శ్రీకాంత్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అద్భుతమైన చికిత్స అందించి.. పసిప్రాణానికిపునర్జన్మనిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి.





**సంగారెడ్డి :** నెలలు నిండకముందే పుట్టిన తమ బాబు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని జగ్గారెడ్డి వద్దకు వచ్చినతల్లిదండ్రులు కేవలం 980 గ్రాముల బరువు ఉండటంతో పాటు లంగ్స్ కూడా డెవలప్ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులు. వెంటనే ఆ పసిబిడ్డను సంగారెడ్డిలోని శిశురక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించిన జగ్గారెడ్డి 50 రోజులపాటు చికిత్స అందించి బిడ్డకు పునర్జన్మ నిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులు.ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి 980 గ్రాముల బిడ్డ ప్రస్తుతం 1.6కిలోల బరువుకు చేరింది.ఈ విషయం తెలిసి స్వయంగా ఆసుపత్రికి వచ్చి శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లను, యాజమాన్యాన్ని అభినందించిన జగ్గారెడ్డి. సంగారెడ్డిలో ఇలాంటి అరుదైన చికిత్స అందించి పసిబిడ్డ ప్రాణాలు కాపాడటం గొప్ప విషయమని తెలిపిన జగ్గారెడ్డి. సంగారెడ్డి పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే, కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకు పునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది. ఆసుపత్రికి వెళ్లి అభినందించిన జగ్గారెడ్డి అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి, డాక్టర్లను ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి, పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాపాడి, ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు. సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం 50 రోజుల చికిత్స కు గాను దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆసుపత్రి యాజమాన్యం బిల్లులో సగం మినహాయింపు ఇచ్చింది.

## రేపే కొడంగల్ (కోస్గి) పాంచజన్య సంకల్ప సభ

సబ్బండ వర్గాలు సకల జనుల వికాసం,

సాధికారత తో కూడిన బహుజన తెలంగాణ

సాధనకు బ్లూ ప్రింట్ ప్రకటించనున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ :** కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు తర్వాత రెండోసారి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించనున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత గారు మే 8న షాద్ నగర్ సమీపంలోని చౌదరిగూడెం లో పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ నిర్వహించిన కల్వకుంట్ల కవిత గారు రాజకీయ పార్టీ స్థాపించి కృష్ణా జలాల్లో తెలంగాణకు, ఉమ్మడి పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తిన కల్వకుంట్ల కవిత గారు జోగులాంబ అమ్మవారు ఆశీస్సులతో రాజకీయంగా మొదటి అడుగు వేసిన కల్వకుంట్ల కవిత గారు బహుజన తెలంగాణ సాధన కోసం ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ వేదికగా పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నారు కోస్గి కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పాంచజన్య సంకల్ప సభ ప్రారంభమవుతుంది 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి పాలమూరు గడ్డ ఊపిరినిచ్చింది .. ఆ రోజు కల్వకుంట్ల కవిత గారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటించి తెలంగాణ ఉద్యమ దీపాన్ని వెలిగించాలని ప్రజలకు అప్పీల్ చేశారు.. ప్రజలు తెలంగాణ ఉద్యమ నాయకత్వాన్ని ఆశీర్వదించి ఢిల్లీకి పంపితే దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందలేదు.. ఆర్థిక అసమానతలు మరింతగా పెరిగాయి.. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాల దోపిడీని మరింత యథేచ్ఛగా కొనసాగిస్తోంది.. ఈ పరిస్థితుల్లో బహుజన తెలంగాణ సాధన ద్వారా సబ్బండ వర్గాలు, సకల జనుల వికాసం సాధికారత సాధించాలనే లక్ష్యంతో కవిత అడుగులు వేస్తున్నారు పాలమూరు జిల్లా నుంచి గెలిచి రాష్ట్ర పాలన సాగిస్తున్నా ఈ గడ్డకు వచ్చిన ప్రయోజనం ఏమీ లేదు.. ఇదే విషయాన్ని పాలమూరు గడ్డ మీది నుంచి.. కొడంగల్ అడ్డా మీది నుంచి ప్రజలకు చాటి చెప్పేందుకు కవిత గారు ఇక్కడికి వస్తున్నారు

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన చౌటుప్పల్ పోలీసులు



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఙ్ఞా మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సాయుధ బలగాల సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ తంగడపల్లి విలేజ్ నుండి తంగడపల్లి చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది.

రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం మరియు నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలియజేయడం జరిగింది.

## చెరువులో కుంటల్లో జాగ్రత్తగాగణపతి విగ్రహమూర్తులను నిమర్జనాలు చేయండి.

ఎస్ఐ మధుసూదన్ రెడ్డి.

**సంగారెడ్డి :** సంగారెడ్డి మండలం రూలర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపతిమండపనిరువకులు మండల ప్రజలకు తమ గ్రామాల వద్ద తమ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహ మూర్తులను నిమర్జనాల సందర్భంగా నిమజ్జనాలు చేసేటప్పుడు గ్రామంలో ఊరేగింపు చేస్తున్నప్పుడు విద్యుత్ తీగల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోండి నిమజ్జనం చేసేటప్పుడు చెరువులో కుంటల్లో జాగ్రత్తగా ఆ విగ్రహమూర్తులను నిమర్జనాలు చేయండి లోతు తెలవక నీటిమట్టంలో మునిగిపోయే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోండి చదువుకునే విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి డీజే లకు ఎలాంటి అనుమతి లేదు సౌండ్ సిస్టం ఇతరులకు ఇబ్బంది అవకాశం ఉన్నందున పోలీసు వారి సూచనలు పాటించాలనితెలియజేస్తున్నాను.సంగారెడ్డి.రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

## వివేకానంద నగర్ డివిజన్లో పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...



**కూకట్పల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని పలు కాలనీ లలో వెల్ఫేర్ అసోసియేషన్ ల వారు ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండపాల నిర్వాహకులు, భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బిజినెస్

### పోర్షే కంపెనీలో 4 వేలకు పైగా ఉద్యోగాల కోత!




**ఇంటర్నెట్ డెస్క్:** జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. తన అనుబంధ పోర్షేలో భారీగా లేఆఫ్స్ ప్రకటించనుంది. దాదాపు 4 వేలకు పైగా ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు జర్మనీకి చెందిన ఓ వార్తాపత్రిక వెల్లడించింది. ఆర్థిక పరమైన సమస్యలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పోర్షేలో సుమారు 4,100 మంది ఉద్యోగులను తొలగించాలని ఫోక్స్‌వ్యాగన్ సూపర్‌వైజరీ బోర్డు ప్రతిపాదించినట్లు సమాచారం. దాదాపు 803.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ.7,715.81 కోట్లు) ఆర్థిక లోటును అధిగమించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సదరు పత్రిక పేర్కొంది. అయితే, జులై నెలలో కంపెనీ మేనేజ్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదించిన 9 వేల ఉద్యోగాల కోతలకు ఇవి అదనం అని తెలిపింది. చైనాలో కార్ల విక్రయాలు క్షీణించడం, ఎలక్ట్రిక్ వాహనాల వ్యూహంలో మార్పులు రావడంతో పోర్షే కంపెనీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ తమ వార్షిక లాభాల అంచనాలను కూడా గణనీయంగా తగ్గించుకోవడం గమనార్హం.

### ఆ పదవి నుంచి మంత్రిని తొలగించండి: ఆర్బీఐ




ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్ర మంత్రి బాబాసాహెబ్ పాటిల్‌తోపాటు మరో ఏడుగురిని లాతూర్ డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ల పదవుల నుంచి తొలగించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశాలు జారీ చేసింది. పదేళ్ల పదవీకాల పరిమితిని మించిన నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకుంది. బాబాసాహెబ్ పాటిల్.. ఉప ముఖ్యమంత్రి సునేత్ర పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి చెందిన నేత. బ్యాంకు సభ్యుడు సతీశ్ జాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల డైరెక్టర్ల పదవీకాలం గరిష్ఠంగా పదేళ్లు ఉంటుంది. ఈ ఏడాది మేలో సతీశ్ జాదవ్ ఇదే అంశాన్ని లేవనెత్తి.. లాతూర్ డీసీసీ బ్యాంక్‌కు చెందిన ఎనిమిది మంది డైరెక్టర్లను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఆర్బీఐ చీఫ్ జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే.. ఆర్బీఐ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో.. జూన్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆరు వారాల్లోగా దీనిపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆగస్టు 3న ఆదేశించడంతో.. ఆర్బీఐ ఈమేరకు చర్యలు తీసుకుంది.

# తెలుగు ప్రజల పెట్టుబడులు..
# రూ.2.95 లక్షల కోట్లు!



తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు పెట్టుబడులపై అవగాహన బాగా పెరుగుతోంది. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్, సిప్‌ల వైపు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. దీనికి తాజాగా విడుదలైన అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా గణాంకాలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు కలిపి దాదాపు రూ.2.95 లక్షల కోట్ల మ్యూచువల్ ఫండ్ ఆస్తులను కలిగి ఉన్నాయి.

**మ్యూచువల్ ఫండ్స్**

జూలై 2026 నాటికి తెలంగాణ రాష్ట్రంలోని మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల విలువ రూ.2.12 లక్షల కోట్లకు చేరుకుంది. గత సంవత్సరం జూలైతో పోలిస్తే ఇది దాదాపు 19 శాతం ఎక్కువ. దీంతో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ రాష్ట్రం 8వ స్థానంలో ఉంది. తెలంగాణలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉంది. రాష్ట్రంలోని మొత్తం మ్యూచువల్ ఫండ్ ఆస్తుల్లో దాదాపు 87 శాతం హైదరాబాద్ నుంచే వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. జూలై 2026 నాటికి రాష్ట్రంలో మ్యూచువల్ ఫండ్‌ఖాతాలో రూ.82,409 కోట్లకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 23 శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. విశాఖపట్నంలో సుమారు రూ.16,614 కోట్ల ఖాతా ఉండగా, విజయవాడలో రూ.8,337 కోట్ల ఖాతా ఉంది. దీన్నిబట్టి చూస్తే.. పెట్టుబడుల సంస్కృతి ఒక్క నగరానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరిస్తోందని తెలుస్తోంది. రెండు రాష్ట్రాల్లోనూ సిప్‌లకు కూడా ఆదరణ పెరుగుతోంది. సిప్ అంటే ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు పెట్టకుండా, ప్రతి నెలా మనకు సాధ్యమైనంత మొత్తాన్ని క్రమం తప్పకుండా మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి చేయడం. తెలంగాణలో సిప్‌ల ద్వారా సుమారు రూ.47,975 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మొత్తం రూ.26,820 కోట్లు అని తెలుస్తోంది. అంటే ప్రజలు మార్కెట్ పరిస్థితులను ప్రతిరోజూ గమనించి పెట్టుబడులు పెట్టడం కంటే, క్రమంగా.. దీర్ఘకాలికంగా పెట్టుబడి చేయడానికి ఆసక్తి చూపుతున్నారని స్పష్టమవుతోంది. ఇక పెట్టుబడిదారుల్లో మహిళలు కూడా భాగస్వాములవుతున్నారు. తెలంగాణలో ఉన్న ప్రత్యేక పెట్టుబడిదారుల్లో సుమారు 24.42 శాతం మహిళలు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంఖ్య 23.60 శాతంగా ఉంది. అంటే మహిళలు కూడా తమ పొదుపులను పెట్టుబడులుగా మార్చుకోవడంపై ఆసక్తి చూపిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా ఈ పెట్టుబడుల పెరుగుదలకు ఒక ముఖ్యమైన కారణంగా కనిపిస్తోంది. 2025-26లో తెలంగాణ జీడీపీ సుమారు రూ.17.82 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ జీడీపీ సుమారు రూ.17.62 లక్షల కోట్లుగా ఉంది. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ.. ప్రజల ఆదాయాలు, పొదుపులు, పెట్టుబడులపై అవగాహన కూడా పెరిగే అవకాశం ఉంటుంది. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో మ్యూచువల్ ఫండ్స్‌పై ప్రజల ఆసక్తి క్రమంగా పెరుగుతోందని స్పష్టంగా అర్థమైపోతోంది.

### మరోసారి బ్యాంకుల దేశవ్యాప్త సమ్మె..
### ఖాతాదారులకు ఎస్‌బీఐ కీలక అలర్ట్!




ఇంటర్నెట్ డెస్క్: బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు యూనియన్లు మరోసారి దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మె ప్రతిపాదన విషయాన్ని గుర్తు చేసిన ఎస్‌బీఐ.. ఖాతాదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. సమ్మె కాలంలో అత్యవసర బ్యాంకింగ్ సేవలను అందించేందుకు తాము అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. ప్రత్యామ్నాయంగా తమ కస్టమర్ సర్వీస్ పాయింట్లనూ వినియోగించుకోవాలని తెలిపింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర డిజిటల్ వేదికలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని తెలిపింది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది. వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు సహా పలు డిమాండ్లపై యూఎఫ్‌బీయూ ఈ నెల 11న సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు కార్యకలాపాలు దేశ వ్యాప్తంగా స్తంభించాయి. అయితే, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 28 నుంచి మరోసారి ఉద్యోగులు సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామంటూ ఇప్పటికే బ్యాంకు యూనియన్లు ప్రకటించాయి.

# కోహ్లీ, రోహిత్ కాదు..
# భారత జట్టులో

భారత క్రికెటర్లలో ఎవరికి బౌలింగ్ చేయడం కష్టం? అని అడగ్గానే.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అని టక్కున చెప్పేస్తారు ఎవరైనా. కానీ ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాత్రం వీరిద్దరు కాదంటున్నాడు. ఇటీవల కమిన్స్ మాట్లాడుతూ తనకు సవాల్ విసిరిన భారత క్రికెటర్ పేరును ఇటీవల వెల్లడించాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో పలుదేశాల నుంచి సవాల్ విసిరిన ఆటగాళ్ల గురించి చెప్పిన ఆసీస్ సారథి.. టీమిండియాతో మ్యాచుల్లో విరాట్, హిట్‌మ్యాన్ కాకుండా తనను ఛతేశ్వర్ పుజారా ఎక్కువగా ఇబ్బంది పెట్టాడని తెలిపాడు. భారత క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు చాలామందే ఉన్నారు. వరల్డ్ క్లాస్ బ్యాటింగ్ విన్యాసాలతో మేటి బౌలర్లను గడగడ వణికించిన వారికి కొదవలేదు. అయితే.. వీరిలో టన్నుల కొద్ది పరుగులు సాధించిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అందరికంటే కాస్త ముందు వరసలో ఉంటారనుకుంటాం. ఎందరో బౌలర్లపై పైచేయి సాధించిన ఈ ఇద్దరు తనను అంతగా ఇబ్బంది పెట్టలేదని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అంటున్నాడు. భారత్ విషయానికొస్తే.. తనను అత్యంత కష్టపెట్టింది మాత్రం ఛతేశ్వర్ పుజారా అని కమిన్స్ అన్నాడు.

తాజాగా ప్రైమ్ వీడియో స్పోర్ట్స్ అంజ్‌లో మాట్లాడిన ప్యాటీ .. పుజారా పట్టుదల, అంకితభావం అమోఘమని, అందుకే అతడిని ఔట్ చేయడం కష్టంగా తోచేదని పేర్కొన్నాడు. టీమిండియాలో పుజారాను ఔట్ చేయడం చాలా కష్టం. అతడు నా వ్యూహాలను చిత్తు చేసేవాడు. అతడు అనుకుంటే సంతోషంగా 100 డాట్ బాల్స్ ఆడేవాడు. అంతేతప్ప ప్రత్యర్థి బౌలర్లకు ఒక్క అవకాశం కూడా ఇచ్చేవాడు కాదు అని కమిన్స్ వెల్లడించాడు.



**కుక్, డివిలియర్స్..**

అలానే వివిధ దేశాల జట్లలో తనకు సవాల్ విసిరిన, తాను ఫిదా అయిన క్రికెటర్ల పేర్లను ఆసీస్ కెప్టెన్ ఈ వీడియోలో చెప్పాడు. మూడు ఫార్మాట్ల కెరీర్లో బ్రెండన్ మెక్‌కల్లమ్(న్యూజిలాండ్), తిలకరత్నే దిల్షాన్ (శ్రీలంక), అలెస్టర్ కుక్(ఇంగ్లండ్), ఏబీ డివిలియర్స్(దక్షిణాఫ్రికా), క్రిస్ గేల్ (వెస్టిండీస్)లు తనను ఇబ్బంది పెట్టారని కమిన్స్ వివరించాడు. ఇక పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ఓవర్లో ఆఖరి బంతికి తాను క్లీన్‌బౌల్డ్ అవ్వడం తనకింకా గుర్తుందని కమిన్స్ అన్నాడు. అక్టోబర్ 9న దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడీ వెటరన్ పేసర్.

## స్పోర్ట్స్

### భారత్, శ్రీలంకకు షాకిస్తూ..
### టీ20ల్లో అగ్రస్థానానికి ఇంగ్లండ్..!




అంతర్జాతీయ పురుషుల టీ20ల్లో ఇంగ్లండ్ జోరు కొనసాగుతోంది. స్వదేశంలో భారత్‌ను వైట్‌వాష్ చేసిన ఇంగ్లండ్.. ఇప్పుడు శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసి ఐసీసీ నంబర్ 1 ర్యాంక్ పట్టేసింది. రెండు రోజుల క్రితం రెండో స్థానంలో ఉన్న హ్యారీబ్రూక్ సేన మూడో టీ20లో అద్భుత విజయంతో టీమిండియాను వెనక్కి నెట్టింది. 1,1021 పాయింట్లు, 269 రేటింగ్స్‌తో అగ్రస్థానానికి ఎగబాకింది ఇంగ్లండ్. స్వదేశంలో పంజా విసురుతున్న ఇంగ్లండ్ పురుషుల టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపింది. ఈమధ్యే సొంతగడ్డపై ఐదు టీ20ల సిరీస్‌లో భారత జట్టును వైట్‌వాష్ చేసిన హ్యారీ బ్రూక్ సేన.. ఈసారి శ్రీలంక పని పట్టింది. మూడు టీ20ల సిరీస్‌లో లంకను చిత్తు చిత్తుగా ఓడించిన ఇంగ్లండ్ నంబర్ 1 ర్యాంకు కైవసం చేసుకుంది. శనివారం జరిగిన మూడో టీ20లో 8 వికెట్ల తేడాతో గెలుపొంది సిరీస్‌ను 3-0తో దక్కించుకున్న ఇంగ్లండ్.. భారత్‌ను రెండో స్థానానికి నెట్టేసింది. ప్రస్తుతం 269 రేటింగ్స్‌తో టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ అగ్రస్థానంలో నిలవగా.. భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు వరసగా రెండు, మూడు, నాలుగు, ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాయి.

### బీసీసీఐ కీలక నిర్ణయం..
### 31 ఏళ్ల తర్వాత స్పెషల్ మ్యాచ్?

భారత క్రికెట్ నియంత్రణ మండలి తన 100 ఏళ్ల ఘనమైన ప్రయాణాన్ని అత్యంత వైభవంగా సెల్‌బ్రేట్ చేసుకోవడానికి సమాయత్తమవుతోంది. ఈ శతాబ్ది ఉత్సవాలను క్రికెట్ చరిత్రలోనే చిరస్మరణీయంగా మార్చేందుకు ఒక ప్రత్యేక మ్యాచ్‌ను నిర్వహించేందుకు బీసీసీఐ ప్రణాళికలు రచిస్తోంది. ఈ ఉత్సవాల సందర్భంగా 'ఇండియా ఎలెవన్ వర్సెస్ రెస్ట్ ఆఫ్ ది వరల్డ్ ఎలెవన్' మధ్య ఒక చారిత్రక మ్యాచ్ జరగనున్నట్లు 'ఆనందబజార్ పత్రిక' తన కథనంలో పేర్కొంది. ఇది గనుక కార్యరూపం దాల్చితే భారత క్రికెట్ దిగ్గజాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల అగ్రశ్రేణి ఆటగాళ్లను ఒకే మైదానంలో చూసే అరుదైన అవకాశం అభిమానులకు దక్కుతుంది. ఈ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు బీసీసీఐ ఏజీఎం ఇప్పటికే ఆమోదం తెలిపింది.

కేవలం ఒక మ్యాచ్ మాత్రమే కాకుండా, గత వంద ఏళ్లలో భారత క్రికెట్ ప్రస్థానాన్ని మరియు ప్రపంచ క్రికెట్‌లో భారత్ సాధించిన విజయాలను ప్రతిబింబించేలా పలు విశేష క్రీడా కార్యక్రమాలను సైతం బీసీసీఐ నిర్వహించనుంది. భారత జట్టు 'రెస్ట్ ఆఫ్ ది వరల్డ్ ఎలెవన్'తో తలపడటం ఇది మొదటిసారేమీ కాదు. గతంలో 1994-95 సీజన్‌లో ఈ రెండు జట్ల మధ్య పరిమిత ఓవర్ల ప్రదర్శన (ఎగ్జిబిషన్) మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో మొదటి మ్యాచ్ 1994 జూన్ 1న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో 45 ఓవర్ల డే-నైట్ మ్యాచ్‌గా జరిగింది. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా ఎలెవన్ 45 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 263 పరుగుల భారీ స్కోరు సాధించింది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (151) అద్భుత



సెంచరీతో విరుచుకుపడగా, వినోద్ కాంబ్లీ (45) కూడా రాణించాడు. అనంతరం 264 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన 'రెస్ట్ ఆఫ్ ది వరల్డ్' నిర్ణీత 45 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత రెండో మ్యాచ్ 1995 మార్చి 24న కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ 5 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఇప్పటివరకు ఈ రెండు జట్ల మధ్య జరిగిన చివరి మ్యాచ్ ఇదే. ఇప్పుడు మళ్లీ దాదాపు 31 ఏళ్ల తర్వాత ఇరు జట్లు ముఖాముఖి తలపడటానికి సిద్ధమవుతుండటం విశేషం.



## నాని 'ది ప్యారడైజ్' సినిమాలో 'పొడుస్తున్న పొద్దుమీద'?

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేయగా, తాజాగా మ్యూజికల్ ఫీస్ట్‌కు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతంలో రాబోతున్న పాటల జాబితా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ఉద్యమ గీతంగా కోట్లాది మంది ప్రజల హృదయాలను హత్తుకున్న ప్రసిద్ధ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అమూల్యమైన గీతం 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా...' పాటను ఈ సినిమాలో ఉపయోగిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే 'ఆయా షేర్', 'ఏష నాగుల' పాటలతో పాటు ఈ ఐకానిక్ ఫోక్ సాంగ్ కూడా సినిమాలో చోటు చేసుకుంటే, థియేటర్లలో ప్రేక్షకుల ఊపు చూసి థియేటర్లు ఊగిపోవడం ఖాయమని సినీ వర్గాలు అంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్, నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు తోడు ఈ ఫోక్ సాంగ్ తాలుక వైబ్స్ తోడైతే సిల్వర్ స్క్రీన్ మీద రికార్డులు తిరగరాయడం పక్కా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై చిత్రయూనిట్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇవి కేవలం రుమర్స్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## రా అండ్ రస్టిక్‌గా ఆశిష్ గాంధీ 'డానీ'.. అంచనాలు పెంచుతున్న ఫస్ట్ స్ట్రైక్ గ్లింప్స్!




టాలీవుడ్ ప్రేక్షకులను ఎంతగానో అలరించేందుకు మరో రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సిద్ధమవుతోంది. ఆశిష్ గాంధీ హీరోగా, కళ్యాణ్‌జీ గోగణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'డానీ'. రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్లపై రిజ్వాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన 'ఫస్ట్ స్ట్రైక్' టీజర్ తాజాగా విడుదల కాగా, సినిమాపై అంచనాలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరాయి. టీజర్ ఆరంభంలోనే "నువ్వు బీచ్‌కి ఎప్పుడూ ఒంటరిగా వస్తావా?" అని హీరోయిన్ అడిగే ప్రశ్నకు, హీరో చెప్పే బోల్డ్ ఆన్సర్ యూత్ ఆడియెన్స్‌ను ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ చేసేలా ఉంది. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో కేవలం రొమాన్స్ మాత్రమే కాకుండా, థ్రిల్ గొలిపే యాక్షన్ సన్నివేశాలకు కూడా పెద్ద పీఠ వేసినట్లు స్పష్టమవుతోంది. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే విజువల్స్, నటీనటుల గ్లామర్ అప్పీల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఇప్పటికే దర్శకుడు కళ్యాణ్‌జీ గోగణ, హీరో ఆశిష్ గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన 'నాటకం', 'కళింగ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించాయి. ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ హ్యాట్రిక్ కొట్టడానికి 'డానీ'తో వస్తుండటంతో సినీ వర్గాల్లోనూ మంచి బజ్ ఏర్పడింది. ఈ చిత్రంలో సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ పరంగా కూడా 'డానీ' ఫస్ట్ స్ట్రైక్ అత్యున్నత ప్రమాణాలతో నిలిచింది. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ చాలా రిచ్‌గా, కలర్ ఫుల్‌గా ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా బీజీఎం అదరగొట్టింది. ఖుషి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి మణికాంత్ ఎడిటర్‌గా, రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రాఫర్లుగా వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను మేకర్స్ విడుదల చేయనున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి అక్టోబర్ నెలలో ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. రా అండ్ రస్టిక్ ఎలిమెంట్స్‌తో రాబోతున్న ఈ 'డానీ' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!




# విజయ్ వారసుడి అరంగేట్రం.. 'సిగ్మా' ట్రైలర్‌తో అదరగొట్టిన జేసన్ సంజయ్, సందీప్ కిషన్!

తమిళనాడు సీఎం స్టార్ హీరో దళపతి విజయ్ వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్న జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ట్రైలర్ చూస్తే.. ఇది పూర్తిగా గ్యాంబ్లింగ్, డ్రగ్స్ మరియు ఒక మనీ హైస్ట్ నేపథ్యంలో సాగే రంగుల ప్రపంచం చుట్టూ తిరిగే పర్ఫెక్ట్ యాక్షన్ డ్రామాగా రూపొందినట్లు స్పష్టమవుతోంది. ఇందులో సందీప్ కిషన్ ఒక వైవిధ్యమైన రేడియో జాకీ పాత్రలో కనిపిస్తూనే, మరోవైపు అండర్ వరల్డ్ డాన్‌గా చెలరేగుతున్న సంపత్ రాజ్ సామ్రాజ్యాన్ని దెబ్బకొట్టే సాహసోపేతమైన మిషన్‌లో కనిపించడం విశేషం. ట్రైలర్ అంతటా కనిపిస్తున్న విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, సంపత్ రాజ్, శివ్ పండిట్, ప్రముఖ కొరియోగ్రాఫర్-నటుడు రాజు సుందరం తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో మెప్పించనున్నారు. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'లైకా ప్రొడక్షన్స్' పతాకంపై సుభాస్కరన్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందిస్తున్న బాణీలు, నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి, అన్ని హంగులను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మహాత్మా గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2, 2026 న తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూట్యూబ్ తో పాటు అన్ని సోషల్ మీడియా వేదికలపై టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతూ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# హాలీవుడ్‌లో నటించాలని ఉంది.. ఆ సినిమాలో నాకు ఛాన్స్ ఇవ్వండి: విజయ్ సేతుపతి

టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన కెరీర్ మరియు రాబోయే ప్రాజెక్ట్‌ల గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఇటీవల నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని ఆయన వెల్లడించారు. నిథిలన్ ఒక అద్భుతమైన దర్శకుడని ప్రశంసించిన విజయ్ సేతుపతి, మొదటి భాగం 'మహారాజా' విడుదల కాకముందు కొందరు ఈ సినిమాపై నమ్మకం ఉంచలేదని, కానీ తాను మాత్రం సినిమా విజయం సాధిస్తుందని గట్టిగా నమ్మానని గుర్తుచేసుకున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా హాలీవుడ్ నుంచి ఓ భారీ ఆఫర్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మాత తనకు ఫోన్ చేసి 'మహారాజా' సినిమాను హాలీవుడ్‌కు అమ్మేశామని చెప్పారని, ఆ చిత్రంలో హాలీవుడ్ స్టార్ నటుడు మాథ్యూ మెక్‌కానగీ నటించబోతున్నారని తెలిపారన్నారు. ఈ విషయం విన్న వెంటనే తాను ఎంతో థ్రిల్ అయ్యానని, నిర్మాతతో మాట్లాడుతూ 'ఒక సినిమాలో నేను ఉచితంగా నటిస్తాను.. కానీ ఆ హాలీవుడ్ రీమేక్‌లో నాకు కూడా ఒక చిన్న పాత్ర ఇప్పించండి.. నేను అక్కడికి వెళ్లి నటిస్తాను' అని సరదాగా అన్నట్లు విజయ్ సేతుపతి తెలిపారు. తనకు మొదటి నుంచీ హాలీవుడ్‌లో నటించాలనే బలమైన కోరిక ఉందని, తన సినిమా అక్కడకు చేరుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందని ఆయన మనసులోని మాటలను బయటపెట్టారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,